విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

బుధవారం 01 మే 2024 8 పేజీలు

ఇండియా కూటమితోనే
ప్రజాస్వామ్యానికి రక్షణ

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

విశాలాంధ్ర-విజయవాడ: కేంద్రంలో బీజేపీ మూడోసారి అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యం అపహాస్యం అవుతుందని ప్రజా స్వామ్యాన్ని రక్షించుకోవటా నికి ఇండియా విజయం సాధించాల్సి ఉం దని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ అన్నారు. ప్రజల కోసం కష్టపడే వ్యక్తి నిత్యం మీతోనే ఉండే సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావును ఈ ఎన్నికల్లో గెలిపించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్, సీపీఎం పార్టీలు బలపర్చిన విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ అభ్యర్థి జి.కోటేశ్వరరావు, విజయవాడ పార్లమెంట్ స్థానానికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి వల్లూరు భార్గవ్ విజయాన్ని కాంక్షిస్తూ సీపీఐ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. విద్యాధరపురం కుమ్మరిపాలెం సెంటర్‌లో రోడ్ షో ప్రారంభం సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వల్లూరు భార్గవ్‌కు 'హస్తం' గుర్తుపై,

నాలుగు స్తంభాల సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్

-మిగతా 2 లో ...

ఏ హామీ నెరవేర్చారని
ఎన్డీఏకు ఓటేయాలి

–జంగాల అజయ్‌కుమార్ సూటి ప్రశ్న

విశాలాంధ్ర-గుంటూరు : ఎన్డీఏ ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీని గత పదేళ్ల కాలంలో నెరవేర్చిందని ఇండియా కూటమి గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి జంగాల అజయ్‌కుమార్ ప్రశ్నించారు. వారికి ఓటు అడిగే హక్కు ఎక్కడ ఉందని నిలదీశారు. ఈ మేరకు ఆయన గుంటూరు మల్లయ్యలింగంభవన్ నుంచి వీడియో సందేశాన్ని మంగళవారం విడుదల చేశారు. పదేళ్ల క్రితం దేశంలో మోదీ నాయకత్వంలోని ఎన్డీఏ తాను అధికారంలోకి వచ్చిన 100 రోజులలో ధరలు తగ్గిస్తానని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని, విదేశాలలో మూలుగుతున్న నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రతి వ్యక్తి బ్యాంకు ఖాతాలో రూ.15 లక్షలు వేస్తానని రకరకాల అబద్ధపు వాగ్ధానాలు చేసి అధికారంలోకి వచ్చిందని గుర్తుచేశారు. మోదీ అధికారం చేపట్టిన తరువాత దేశంలో పేదలకు మూడు పూటల తినడానికి తిండి లేని పరిస్థితులు నెలకొన్నాయని, వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు నింగినంటాయని అన్నారు. వీటి ప్రభావం నిత్యావసర వస్తువులపై పడి కూలీనాలి చేసుకునే పేదల బతుకులు బుగ్గిపాలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ మోదీ మాత్రం లక్షల విలువ చేసే

-మిగతా 2 లో ...

నేడు మేడే ఉత్సవాలు జయప్రదం చేయండి : మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు నగరంలోని అన్ని డివిజన్‌లలో మే 1న మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట మాల్యాద్రి ఒక ప్రకటనలో కార్మికులకు పిలుపునిచ్చారు. ఎన్నికల కోడ్‌ను దృష్టిలో ఉంచుకుని పార్టీ పతాకాలను ఎగురవేయవద్దని, కార్మిక సంఘం పతాకాలు ఆవిష్కరించి ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారుత

ఈవీఎం మేనేజ్‌మెంట్ సిస్టమ్‌తో మొదటి ర్యాండమైజేషన్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: మంగళవారం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం వేణుగోపాల్ రెడ్డి రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో గుంటూరు పశ్చిమ నియోజక వర్గంకు అదనంగా అవసరమైన ఈవీఎంల బ్యాలెట్ యూనిట్ల కేటాయింపుకు ఈవీఎం మేనేజ్మెంట్ సిస్టమ్ ద్వారా సప్లిమెంటరీ మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గంకు 30 మంది అభ్యర్థులు, గుంటూరు పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గంకు 28 మంది అభ్యర్థులు, మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి

-మిగతా 2 లో ...

పోలింగ్‌కు 72 గంటల ముందు ప్రచారం నిలిపివేయాలి

విశాలాంధ్ర బ్యూరో, మచిలీపట్నం: ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా పోలింగ్ కు 72 గంటల ముందు రాజకీయ ప్రచార బల్క్ ఎస్ఎంఎస్ లు, వాయిస్ మెసేజ్ లు నిలుపు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ సర్వీస్ ప్రొవైడర్స్ కు సూచించారు. మంగళవారం కలెక్టరేట్లో తమ చాంబర్లో వివిధ నెట్వర్క్ సర్వీస్ ప్రొవైడర్స్ తో నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ, మే 13వ తేదీ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్న దృష్ట్యా, పోలింగ్ తేదీకి 72 గంటల ముందు అంటే మే నెల 10వ తేదీ సాయంత్రం 5 గంటల నుంచి వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు వారి రాజకీయ ప్రచార ప్రకటనలకు సంబంధించిన బల్క్ ఎస్ఎంఎస్ లు, వాయిస్ మెసేజ్ లను పంపకూడదని, అలా పంపితే ప్రవర్తన

-మిగతా 2 లో ...

మే డే ఘనంగా నిర్వహిద్దాం

విశాలాంధ్ర-మచిలీపట్నం: మే డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు యర్రంశెట్టి ఈశ్వరరావు తెలిపారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో తాడిపర్తి రామకృష్ణ అధ్యక్షతన మంగళవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల దినోత్సవం ఘనంగా నిర్వహించాలని, మున్సిపల్ కార్మికులు నివాసాలు ఉండే వివిధ వార్డుల్లో ఏఐటీయూసీ పతాకాలు ఆవిష్కరించి మే డే ప్రాధాన్యత గురించి వివరించాలని సమావేశంలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కర్నాటి అర్జున్‌రావు, యర్రంశెట్టి శ్రీమన్నారాయణ, అల్లం శ్రీను, గుర్రం దుర్గారావు, సిద్ది రెడ్డి మౌలాలి, సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి రేషన్ పంపిణీ : జేసీ

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : మే 1వ తేదీ ఉదయం నుంచే రేషన్ కార్డు దారులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తారని జిల్లా జాయింట్ కలెక్టర్ డా.సంపత్‌కుమార్ తెలిపారు. నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం మొబైల్ డిస్పర్సింగ్ యూనిట్ అపరేటర్లు బుధవారం ఉదయం 7గంటల నుంచి ప్రతి రోజూ రేషన్ కార్డు దారులకు ఇంటి వద్దనే నిత్యవసర సరుకులు పంపిణీ చేయటం జరుగుతుందని తెలిపారు. విటమిన్ ఏ, పోలిక్ యాసిడ్, మిటమిన్ బీ12, ఐరన్ కలిపిన పోషక విలువలతో కూడిన బియ్యాన్ని పంపిణీ చేస్తున్నందున కార్డు దారులు ఈ బియ్యాన్ని వినిచుకోవాలని తెలిపారు. జిల్లాలోని కార్డు దారులు ప్రభుత్వం సరఫరా చేసే పోషక విలువల పోర్టిఫైడ్ బియ్యం, పంచదార, గోదుమ పిండిలను కార్డు దారులు సద్వినియోగం చేసుకోవాలని, పోషక విలువలు కలిగిన చిక్కీ, గోదుమ పిండిని కేజీ రూ.16 ఇవ్వటం జరుగుతున్నట్లు తెలిపారు. చౌక దరల దుకాణాల డీలర్లు, ఎంపీయు ఆపరేటర్లు ద్వారా బుధవారం నుంచి సరుకులు పంపిణీ ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిత్యవసర సరుకులు పంపిణీలో ఫిర్యాదులుంటే టోల్ ఫ్రీ నెంబర్ 1967 ఫోన్ చేయవచ్చని జేసీ తెలిపారు.

స్ట్రాంగ్ రూమ్‌ల పరిశీలన

విశాలాంధ్ర-మైలవరం: మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గాల సాధారణ పరిశీలకులు నరీందర్ సింగ్ బాలి గురువారం మూడు నియోజకవర్గాల పరిధిలో పర్యటించి ఆర్‌వో కార్యాలయాల్లో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను పరిశీలించారు. అదే విధంగా నియోజకవర్గాల పరిధిలో స్వేచ్ఛాయుతంగా, ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఎన్నికల నిర్వహణకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్‌లకు సంబంధించి చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. మైలవరం లక్కిరెడ్డి లక్ష్మీ రెడ్డి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోని ఈవీఎం, వీవీప్యాట్ స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించారు. నందిగామలోని కేవీర్‌కాలేజీ, జగ్గయ్యపేట జిల్లా పరిషత్ హైస్కూల్ లోని స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించారు.

(మొదటి పేజీ తరువాయి)

ఇండియా కూటమితోనే ప్రజాస్వామ్యానికి రక్షణ

విజయవాడ పశ్చిమ నియోజకవర్గ సీపీఐ ఎమ్మెల్యే అభ్యర్థి జి.కోటేశ్వరరావుకు 'కంకి-కొడవలి' గుర్తుపై ఓట్లు వేసి గెలిపంచాలని కోరారు. రాష్ట్రంలో సీఎం జగన్ రాష్ట్రాన్ని అప్పులు పాలు చేశారన్నారు. విశాఖ రైల్వే జోన్, ప్రత్యేక హెూదా సాధించలేదన్నారు. కడప స్టీల్ ప్లాంట్ కోసం శంకుస్థాపనలు చేయటం తప్ప అడుగు ముందుకు సాగలేదన్నారు. పశ్చిమ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకమిటీ కన్వీనర్ దోనేపూడి శంకర్, సీపీఐ కృష్ణాజిల్లా కార్యదర్శి టీ.తాతయ్య, సీపీఐ కృష్ణాజిల్లా కార్యదర్శి టీ.తాతయ్య, సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు, కార్యదర్శివర్గ సభ్యులు కేవీ భాస్కరరావు, తాడి పైడియ్య, మూలి సాంబశివరావు, పంచదార్ల దుర్గాంబ, అప్పురబోతు రాము, కొట్టు రమణారావు, కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు వీరంకి రామచంద్రరావు, సీపీఎం నాయకులు బోయ సత్యబాబు తదితరులు పాల్గొన్నారు. రోడ్డు షోలు నాయకులపై ప్రజలు పూలవర్షం కురిపించారు. నాయకులు ప్రసంగాలను ఆలికించి కొన్ని అంశాలను సహచరులతో చర్చిస్తూ పాలకుల పని విధానాన్ని బేరీజు వేసుకుంటూ కమ్యూనిస్టుల అవసరం ఉందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఏ హామీ నెరవేర్చారని ఎన్డీఏకు ఓటేయాలి

సూటు బూటు వేసుకుని ప్రపంచాన్ని చుట్టివస్తున్నారని విమర్శించారు. ఆకలిదప్పులతో ప్రజలు అల్లాడిపోతుంటే విగ్రహాలు, మందిరాలకు వేల కోట్లు ఖర్చు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము మళ్లీ అధికారంలోకి వస్తే ముస్లింల రిజర్వేషన్లు రద్దు చేస్తామని, ఇండియా కూటమి అధికారంలోకి వస్తే హిందువుల మెడలో మంగళసూత్రాలు ఉండవని బహిరంగంగానే చెబుతున్నారని విమర్శించారు. ఇటువంటి మతోన్మాద చర్యలు దేశంలో పుట్టిన ప్రజలు ఎవ్వరూ సహించరని అన్నారు. మత స్వేచ్ఛ ప్రసాదించిన రాజ్యాంగాన్ని దేశం కలిగి ఉందని, అటువంటి రాజ్యాంగానికి నేడు మోదీ తూట్లు పొడుస్తున్నారని అన్నారు. దేశభక్తి అనే పదం ఉచ్చరించే హక్కు కూడా ఎన్డీఏ ప్రభుత్వం లేకుండా చేస్తుందన్నారు. గుజరాత్ పెట్టుబడిదారులు బ్యాంకులను లూటీ చేస్తే ఆ నష్టాన్ని పూడ్చడానికి పన్నుల రూపంలో పేదల నుంచి ఆ మొత్తాన్ని వసూలు చేస్తుందని ధ్వజమెత్తారు. అంబానీ, అదానీ వంటి అతికొద్ది మంది పెట్టుబడిదారులు దేశ ఆర్థిక, పారిశ్రామిక రంగాలను ఆక్రమించి రాజకీయ రంగాన్ని శాసిస్తున్నారని అన్నారు. మణిపూర్ దారుణంపై కనీసం స్పందించేంత సమయం ప్రధాని నరేంద్ర మోదీకి, హోంమంత్రి అమిత్ షాకు లేకపోవడం శోచనీయమని అన్నారు. దేశం ముందుకు పోతుందని ప్రగల్భాలు పలుకుతున్నారని, ముందుకుపోతోంది దేశం కాదని, కార్పొరేట్ శక్తులు, మతోన్మాద శక్తులని అన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ఇండియా కూటమిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇండియా కూటమి గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా తనకు కంకి కొండవలి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని, అదేవిధంగా మంగళగిరిలో సుత్తి, కొడవలి, నక్షత్రం, మిగిలిన అన్ని చోట్ల హస్తం గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

ఈవీఎం మేనేజ్‌మెంట్ సిస్టమ్‌తో మొదటి ర్యాండమైజేషన్

40 మంది అభ్యర్థులు పోటీలో ఉండటం వలన ఇక్కడ అదనంగా ఈవీఎం బ్యాలెట్ యూనిట్లు కేటాయించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం జిల్లాలోని ఈవీఎం గౌడన్ లో 684 మాత్రమే బ్యాలెట్ యూనిట్లు ఉండటంతో వీటిలో గుంటూరు పశ్చిమ శాసన సభ నియోజకవర్గంలోని 282 పోలింగ్ బూత్ లకు రిజర్వుతో కలిపి అవసరమైన 349 బ్యాలెట్ యూనిట్లను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించటం జరుగుతుందన్నారు. గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గానికి, మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి అవసరమైన బ్యాలెట్ యూనిట్లను పల్నాడు, బాపట్ల, ఏలూరు జిల్లాలో రిజర్వులో ఉన్న బ్యాలెట్ యూనిట్లను రాష్ట్ర ఎన్నికల సంఘం జిల్లాకు కేటాయించిందన్నారు. ఆ బ్యాలెట్ యూనిట్లు మంగళవారం రాత్రికి జిల్లాకు చేరుకుంటాయని, వీటికి బుధవారం బీఈఎల్ నుంచి వచ్చిన ఇంజనీర్ల ఆధ్వర్వులో ఫస్ట్ లెవల్ చెకింగ్ నిర్వహించి, ర్యాండమైజేషన్ చేసి గుంటూరు పార్లమెంట్ నియోకవర్గం, మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంకు పంపటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, అదనపు కమిషనర్ రాజ్యలక్ష్మీ, ఈవీఎం నోడల్ అధికారి వేణుగోపాల్, ఐటీ నోడల్ అధికారి రఘు రాజకీయపార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

పోలింగ్‌కు 72 గంటల ముందు ప్రచారం నిలిపివేయాలి

నియమావళి ఉల్లంఘనలుగా పరిగణించబడతాయని, కావున వాటిని నిలువరించాలని, అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని వివిధ నెట్వర్క్ ప్రొవైడర్స్ కు కలెక్టర్ సూచించారు. మే 10వ తేదీ కంటే ముందు బల్క్ ఎస్ఎంఎస్ లు, వాయిస్ మెసేజ్ లు పంపాలంటే ఎంసీఎంసీ నుండి ప్రీ సర్టిఫికేషన్ పొందవలసి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె. చంద్రశేఖర రావు, కమ్యూనికేషన్ నోడల్ అధికారి ఎస్. ఎస్. కృష్ణ, ఎంసిసి నోడల్ అధికారి హాజీబేగ్, మీడియా నోడల్ అధికారి ఎంకటేశ్వర ప్రసాద్, బిఎస్ఎన్ఎల్ ఏజీఎం ఈ. శ్రీనివాసరావు, ఏపీ ఫైబర్ నెట్ ప్రతినిధి అబ్బాస్ హుస్సేన్, ఎయిర్టెల్ మేనేజర్ కే శ్యాంబాబు, ఎయిర్టెల్ వైఫై ప్రతినిధి లక్ష్మీనారాయణ, జియో నెట్వర్క్ ప్రతినిధి రవి తదితరులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా మండల ప్రజా పరిషత్ సమావేశం

విశాలాంధ్ర-కూచిపూడి : మరొక 13 రోజుల్లో ఎన్నికలు జరగనున్న నేపద్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన మొవ్వ మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగానే సాగింది. దీనికి తోడు ఎండ వేడిమి గాలులు, రాజకీయ వేడుకలు సైతం గ్రామాల్లో కొనసాగుతుండడంతో అటు ఎంపీటీసీలు కానీ, ఇది సర్పంచులు గాని నామమాత్రంగానే హాజరైనారు. సమావేశం ప్రారంభమైన సమయంలో పెదపూడి ఎంపీటీసీ కందుల వెంకట కోటేశ్వరరావు (వైస్ ఎంపీపీ), కాకుమాను శ్రీలక్ష్మి (మంత్రి పాలెం), హాజరు కాగా కూచిపూడి, వేములమడ, మొవ్వపాలెం, నిడుమోలు సర్పంచులు మాత్రమే హాజరైనారు. అధికారుల హాజరు కూడా అంతటి మాత్రం గానే ఉంది. వారందరూ ఎన్నికల అధికారులుగా విధులు నిర్వహిస్తుండడంతో హాజరు కాలేదు. ఈ సందర్భంగా ఎంపీపీ సమావేశంపై పలు సూచనలు ఇచ్చారు. మండల స్థాయిలో హాజరైన అధికారులు నలుగురైదుగురు తమ శాఖల ప్రణాళికలను వివరించారు.

వసంత ప్రచార ర్యాలీలో వైసీపీ కార్యకర్తలు హల్‌చల్

విశాలాంధ్ర-ఇబ్రహీంపట్నం : ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాద్ తో పాటు కొటికలపూడి గ్రామ కార్యకర్తలపైపోలీసులు అక్రమ కేసులు నమోదు చేయటంపై ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఎన్డీఏ కూటమి అభ్యర్థి వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కొటికలపూడిలో సోమవారం రాత్రి ప్రచార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి కార్యకర్తలు ర్యాలీలు బాణసంచాను కాల్చారు. అయితే కొందరు వైసిపి కార్యకర్తలు బానాసంచాను కాల్చొద్దు అంటూ అడ్డుకోవడమే కాకుండా వాటిని చెల్లాచెదురుగా విసిరేశారు. బాణసంచాను చెల్లాచెదురు చేసిన సమయంలో ఒకరిద్దరు వైసీపీ కార్యకర్తలకు స్వల్ప గాయాలు అయ్యాయి. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరుతున్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ హెచ్చరించారు. ప్రతి వారం నిర్వహించే మొబైల్ కోర్టులో భాగంగా సర్కిల్-1 కార్యాలయంలో మంగళవారం మొబైల్ కోర్ట్ నిర్వహించారు. సర్కిల్-1 పరిధిలో వీఎంసీ నిబందనలు ఉల్లంఘించిన 25 మందిపై శానిటరీ ఇన్‌స్పెక్టర్లు కేసులను నమోదు చేశారు. దీంతో కార్పొరేషన్ కోర్ట్ న్యాయమూర్తి విజయ్‌కుమార్‌రెడ్డి ఆయా కేసులను విచారించారు. నిందితులపై నేరం రుజువు కావటంతో న్యాయమూర్తి రూ.14730 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రజలు కానీ వ్యాపారస్తులు కానీ రోడ్లపై చెత్త వేసిన, మురుగు కాలువల్లో మురుగు ప్రవాహానికి అటంకం కలిగించినా, రోడ్లుపై పెంపుడు జంతువుల్ని ఉంచిన, లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహించినా అలాంటి వారిపై మొబైల్ కోడ్ చర్యలు తీసుకుంటుందని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ హెల్త్ ఆఫీసర్-1 డాక్టర్ సురేష్, 38, 39, 42, 44, 51, 52 డివిజన్ల శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

గ్రంథాలయ సమ్మర్ క్యాంపులో శ్రీ శ్రీ సేవలను కొనియాడారు.

విశాలాంధ్ర-కంచికచర్ల: శ్రీ శ్రీ 114 వ జయంతి సంధర్భంగా కంచికచర్ల శాఖా గ్రంథాలయంలో సమ్మర్ క్యాంప్ విద్యార్థులకు తెలుగు మాస్టర్ యెస్.కె ఇస్మాయిల్ సాహిత్య రంగంలో శ్రీ శ్రీ చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు.తెలుగు సాహిత్యం మరియు చలనచిత్రాలలో తన రచనలకు ప్రసిద్ధి చెందిన భారతీయ కవి మరియు గేయ రచయిత మహా ప్రస్థానం అనే సంకలనానికి ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీ జాతీయ చలనచిత్ర పురస్కారం, నంది అవార్డు మరియు సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత అని తెలిపారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India &Anr.)

Name and address of candidate : **KESINENI SRINIVAS (NANI), 48-16-11/3B, Mahanadu Road, Autonagar, Vijayawada-7**

Name of political party : **Yuvajana Sramika Rythu Congress party**

(Independent candidates should write "Independent" here)

Name of Election : **GENERAL ELECTIONS - 2024**

*Name of Constituency : **12-VIJAYAWADA PARLIAMENTARY CONSTITUENCY**

I KESINENI SRINIVAS (NANI) (name of candidate), a candidate for the above-mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal cases

SL No.	Name of the Court	Case No. and date	Status of case(s)	Section(s) of Acts concerned and brief description of offence(s)
1	**High Court of Andhra Pradesh, Amravathi**	**FIR 20/2020 of Krishna Lanka PS. Dated 10/1/2020**	**Stay orders by Hon. High Court of AP Vide I.A. No 1/2020, CRLP No. 643/2020, 644/2020, 645/2020 dated 5/2/2020, 18/2/2020 and 24/6/2020 and Interim Order dated 7/10/2020. Interim Orders shall remain in force until further orders.**	**Sec 353, 143, 341, 188 r/w Sec 149 of IPC.** **Unlawful assembly, deter public servant's discharge of duty, disobedience to Order duly promulgated by public servant at the CAR HQ gate during capital city agitation.**

(B) Details about cases of conviction for criminal offences

SI. No.	Name of Court & Date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
1	**Nil**	**Not applicable**	**Not applicable**

మే నెల పింఛన్లు బ్యాంకు ఖాతాలో జమ

విశాలాంధ్ర-కోడూరు : మే నెల పింఛన్లు బ్యాంకు ఖాతాల్లో జమచేసినట్లు, బ్యాంకు ఖాతాలు లేని వారికి ఇంటికి వెళ్ళి ఇస్తారని ఎంపీడీఓ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు.

కోడూరులో జాతీయ ఉపాధి కూలీల ఆందోళన

విశాలాంధ్ర-కోడూరు : మండల పరిధిలోని కోడూరు శివారు దింటిమెరక గ్రామానికి చెందిన పలు గ్రూపుల జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద పనిచేస్తున్న కూలీలు మంగళవారం ఆందోళన వ్యక్తం చేసారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు చేపట్టాలి అని కోరారు.

కూచిపూడి నాట్య కళాపీఠం సందర్శించిన ఎలక్షన్ అబ్జర్వర్

విశాలాంధ్ర-కూచిపూడి: పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కూచిపూడి శాసిద్ధేంద్రయోగి నాట్య కళాకారం ను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎలక్షన్ పరిశీలకులు ప్రసాద ప్రహ్లాద (శాంతిభద్రతలు) మంగళవారం సాయంత్రం సందర్శించి నాటి నేటి నాట్యాచార్యులు జీవిత విశేషాలను తెలుసుకొన్నారు. అనంతరం కూచిపూడి నాట్యానికి ఆద్యులైన శ్రీ సిద్ధేంద్ర యోగి పుంగవులు వివరాలను తెలుసుకొన్నారు. నాట్యాచార్యాల ఇలవేల్పు అయిన శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అలాగే నాట్య లెజెండ్ పద్మభూషణ్ డాక్టరు వెంపటి చినసత్యం విగ్రహాన్ని స్మృతిసదనాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈయనకు పి.ఆర్.ఓ. వై.వి. ఫణి కుమార్ వివరాలు తెల్పారు ఈమ ఈయనతో పాటు కూచిపూడి ఎస్. ఇటి శ్రీనివాస్ పాల్గొన్నారు

రామచంద్ర పై దాడి హేయమైన చర్య : సేకుబోయిన

విశాలాంధ్ర-మచిలీపట్నం: భారతీయ చైతన్య యువజన పార్టీ అధినేత రామచంద్ర యాదవ్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని శేకుబోయిన సుబ్రమణ్యం డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక ఈడేపల్లి కృష్ణాజిల్లా బి.సి సంక్షేమ సంఘం కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం మాట్లాడుతూ వెనుకబడిన కులాల వారు రాజకీయంగా ఎదగడం వై.సి.పి పాలకులకు ఇష్టం లేదని ఆయన తీవ్రంగా విమర్శించారు. రామచంద్ర యాదవ్ పై జరిగిన దాడి దీనికి ఒక ఉదాహరణ అన్నారు. ఎన్నికల్లో జయాపజయాలను నిర్దేశించే సత్తా ఉన్న బీ.సీ లపై దాడులు చేస్తే ఏ రాజకీయ పార్టీ అయినా తమ ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందని సుబ్రహ్మణ్యం హెచ్చరించారు. బీ.సీ.వై పార్టీ వాహనాలను తగలబెట్టి, వారి అనుచరులను తీవ్రంగా కొట్టి,పార్టీ అధినేతపై హత్యయత్నానికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని సుబ్రమణ్యం డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మురాల వెంకటేశ్వరరావు,నిక్కు రాధాకృష్ణ,జన్ను గోవిందు, అమీన్ ఇమ్రాన్, ఎం. పవన్, తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర-విజయవాడ: మొగల్రాజపురం సెక్షన్ లబ్బీపేట విద్యుత్ ఉపకేంద్రం 11 కేవీ లబ్బీపేట ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతులు, నిర్వహణ నిమిత్తం బుధవారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పీసీపీడీసీఎల్ విజయవాడ టౌన్ కార్యనిర్వాహక ఇంజనీర్ బీవీ సుధాకర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పిచ్చయ్య వీధి, మసీదు వీధి, దుర్గా రైస్ మిల్ ఏరియా, పైడయ్య వీధి, టెంపుల్ స్ట్రీట్, లబ్బీపేట, పశువుల హాస్పిటల్ రోడ్డు, బందర్ రోడ్డు తదితర ప్రాంతాలు ఉన్నాయి. ఆయా ప్రాంత విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

శ్రీశ్రీ ప్రతిపలుకు నిప్పు కణిక

విశాలాంధ్ర-విజయవాడ: మహా కవి శ్రీ శ్రీ ప్రతి పలుకు నిప్పుకణిక, ప్రతి పదం ఓ శపథం, భావం సరికొత్త పథం అక్షరాల అణ్వాయుధం అనిపిస్తే మళ్ళీ మళ్ళీ చదవాలని పిస్తే అది శ్రీ శ్రీ కవిత అని శ్రీశ్రీ సాహిత్య నిధి కన్వీనర్ సింగం పల్లి అశోక్ కుమార్ అన్నారు. మహాకవి శ్రీ శ్రీ 114 వ జయంతి సందర్భంగా స్థానిక తుమ్మల పల్లి కళాక్షేత్రం ఆవరణలో ఉన్న శ్రీ శ్రీ విగ్రహం వద్ద మంగళవారం సమావేశం నిర్వహించారు.శ్రీ శ్రీ సాహిత్య నిధి వెలువరించిన 10 పుస్తకాలను ఆవిష్కరించారు. అశోక్ కుమార్ మాట్లాడుతూ రోజులు మారుతున్నా తరాలు మారుతున్నా సమాజంలో దోపిడి, అసమానతలు ఉన్నంత వరకు శ్రీ శ్రీ సాహిత్యం ఉంటుందని అన్నారు. అభ్యుదయ రచయితల సంఘం జిల్లా కార్యదర్శి పరుచూరి అజయ్ కుమార్, జన సాహితి కార్యదర్శి దివి కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నికల్లో రాజకీయ పార్టీలు అభ్యర్థులు ఇస్తున్న పథకాలు హామీలు కేవలం ప్రజల్ని ప్రలోభ పెట్టడమే నని నేటి రాజకీయాలు వ్యాపార మయం కార్పొరేట్ ప్రయోజనాలు తప్ప మరొకటి కాదని అన్నారు. ఎక్స్ రే సాహిత్య సంస్థ అధ్యక్షులు కొల్లూరి సాహితీ స్రవంతి నాయకులు వడ్లమూడి పద్మ మాట్లాడుతూ సమాజాన్ని పట్టి పీడిస్తున్న అవినీతి పేదరికం, సంక్షోభం, సామ్రాజ్యవాదం వంటి సమస్యల మీద తన శ్రీశ్రీ తన సాహిత్యం ద్వారా సమాజాన్నీ మేల్కొలిపారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు అరసవిల్లి కృష్ణ, ఒర ప్రసాద్ మోతుకూరి అరుణ కుమార్ , చెరుకూరి సత్యనారాయణ, బండ్ల మాధవరావు, గోళ్ళ నారాయణ రావు, ఆంజనేయ రాజు, కొల్లా రాజమోహన్ , తాజా రావు, చలపాక ప్రకాష్, వేణు గోపాల్, నాగిరెడ్డి రమేష్ చంద్ర తదితరులు పాల్గొన్నారు. తొలుత శ్రీ శ్రీ విగ్రహం మీద ఎర్ర శాలువా కప్పారు.

నిడదవోలు-కొవ్వూరు స్టేషన్‌ల మధ్య ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ సిస్టమ్

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : రైలు నియంత్రణ, ప్రమాదాల నివారణకు చేపట్టిను అధునీకరణ పనుల్లో భాగంగా విజయవాడ డివిజన్‌లో నిడదవోలు-కొవ్వూరు స్టేషన్‌ల మధ్య 14.82 కి.మీ అధునాతన ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ సిస్టమ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు.ఇప్పటి వరకు డివిజన్‌లో 37.7 కి.మీ పొడవున ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ సిస్టమ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు అయ్యింది. విజయవాడ డివిజన్‌లో రైల్వే నెట్‌వర్క్‌లో భద్రత,సామర్థ్యాన్ని పెంపొందించడం గతి శక్తి యూనిట్ లక్ష్యం దానిలో భాగంగా అధునాతన మౌలిక సదుపాయాల అప్‌గ్రేడ్‌లో నిడద వోలు-కొవ్వూరు స్టేషన్‌ల మధ్య 14.82 కి.మీ విస్తరణ కోసం అధునాతన ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ సిస్టమ్‌ను ప్రారంచారు. నిడదవోలు-కొవ్వూరు సెక్షన్‌లోని అత్యంత రద్దీ సెక్షన్‌లో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ని అమలు చేయడానికి రూ.21.83 కోట్లతో 9 నెలలో పూర్తి చేశారు. భారతీయ రైల్వేలలో ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ (ఎబిఎస్) వ్యవస్థ అనేది రైల్వే సిగ్నలింగ్ పద్ధతి, ఇది రైల్వే లైన్‌ను వరుస ట్రాక్ విభాగాలు లేదా బ్లాక్‌లుగా విభజిస్తుంది.ఆటోమేటిక్ సిగ్నల్స్ ఉపయోగించి ఈ బ్లాక్‌ల మధ్య రైళ్ల కదలికను సిస్టమ్ నియంత్రిస్తుంది. ఎబిఎస్ ఆపరేషన్ రైళ్లు స్వయంచాలకంగా పనిచేయడానికి అనుమతిస్తుంది, భద్రతతో పాటు సెక్షనల్ సామర్థ్యాన్ని పెంచుతుంది. సాధారణ ఇంటర్మీడియట్ బ్లాక్ లేదా అబ్సొల్యూట్ బ్లాక్ సిగ్నలింగ్ సిస్టమ్ పని చేయడం కంటే రైళ్ల నిర్బంధాన్ని,రైలు ట్రాఫిక్ యొక్క వేగవంతమైన కదలికను తగ్గించడం ద్వారా ఒక విభాగంలో మరిన్ని ట్రైన్‌లను ఉంచడానికి ఇది సహాయపడుతుంది. ఇప్పటి వరకు విజయవాడ-గన్నవరం,విజయవాడ-కృష్ణా కెనాల్ జంక్షన్ మధ్య ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ సిస్టమ్‌ను అమర్చారు. దీంతో డివిజన్‌లో 37.7 కి.మీ పలును పూర్తి చేశారు.నిడదవోలు-కొవ్వూరు సెక్షన్ రైల్వే నెట్‌వర్క్‌లో ఒక ముఖ్యమైన భాగం, ఇది ప్రయాణీకుల,సరకు రవాణా రెండింటికీ సేవలు అందిస్తుంది.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT JAGGAYYAPETA

E.P.No.25/2022 In A.C.P.No.20/19

BETWEEN:

Shriram Chits (P) Ltd Jaggayyapeta Branch - D.H.R.

Vs.

M. Vijaya Babu & Others - J.D.Rs

To,

JDR No.1

M. Vijaya Babu, S/o. Durga Rao, Hindu aged about 33 years, Medical Officer, D.No : 10-71, Reddy Bazar, Chandarla padu Post & Mandal, Krishna Dist.

పై నెంబరు ఇ.పి.లో DHR Company వారు JDR1 పై Decree బాకీని ఖర్చులతో రాబట్టుకొనుటకు U/or R21 R48 CPC ప్రకారం దాఖలు చేయగా అందుపై ఇ.పి.లో 1వ JDRకు U/or R21 R48 CPC ప్రకారం నోటీసులు నిమిత్తం ది. **14-05-2024** శ్రీ కోర్టువారు వాయిదాగా వేసివున్నారు. కావున ఆ రోజు **ఉదయం గం. 10.30ని॥లకు** 1వ JDRపై కోర్టువారి ఎదుట స్వయంగాగాని, న్యాయవాది ద్వారాగాని హాజరై తమకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేనియెడల శ్రీ కోర్టువారిచే మీ వరోక్షముగా విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

వాయిదా తేది : 14-5-2024

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)

పసుపులేటి సత్య శ్రీనివాసరావు, అడ్వకేట్,
జగ్గయ్యపేట.

బహిరంగ ప్రకటన

నాక్లయింట్ అయిన రెప్కో హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తెనాలి వారి తరుపున బ్రాంచ్‌మేనేజర్ గారి సంజాయిషీ ప్రకారం యావన్మందికీ తెలియచేయునది ఏమనగా, ఈ దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్థి కృష్ణాజిల్లా, కానూరు, పాత చెక్‌పోస్టు, డోర్ నెం:12-23 కాపురస్తులు కాట్రు ప్రేమ్‌కుమార్ వగైరాలు ది.19-12-2023న చేసుకున్న పార్టీషన్ దస్తావేజు నెం.27/2024 యస్.ఆర్.ఓ.ఏలూరులో రిజిస్టర్ కాబడిన పార్టీషన్ దస్తావేజు ద్వారా బి-షెడ్యూలు ఆస్తి సంక్రమించి యున్నదని, అట్టి ఆస్థిపై కాట్రు ప్రేమ్‌కుమార్ వగైరాలు నా క్లయింటు వారి వద్ద నుంచి ఋణసౌకర్యంను అభ్యర్థించగా, నాక్లయింట్ మంజూరు చేసి వున్నారు. కావున షెడ్యూలు ఆస్తిపై ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరం వగైరాలు వున్న యెడల నాకు గాని, నా క్లయింట్ గాని ఈ ప్రకటన వెలువడిన తేది నుండి వారం రోజులు లోగా లిఖిత పూర్వకంగా వ్రాతపూర్వకమైన అధారాలతో క్రింద చిరునామాకు సంప్రదించవలెను. గడువు తదుపరి వచ్చిన అభ్యంతరములు నాక్లయింటును బైండుచేయజాలవు మరియు నిర్వివాద, నిష్పేచీ ఆస్థిగా భావించబడును.

షెడ్యూలు-బి :1వ ప్రతి:- కృష్ణా డి॥, పటమట సబ్.డి॥, పెనమలూరు(మం), విజయవాడ రూరల్, వై.యస్.ఆర్ తాడిగడప మున్సిపాలిటీలో చేరిన కానూరు గ్రామం బాపతు ఆర్.యస్. నెం. 219/30 దాఖలా చ.గ.81-6-0లు నివేశన స్థలం అందలి గల డోర్.నెం.14-12-30 దాఖలా ఆర్.సి.సి. డాబా బిల్డింగ్ వగైరాలకు **హద్దులు.తూర్పు:** చిట్టు యోబు గారి స్థలం, **దక్షిణం:** జాయింటు దారి కొంతవరకు, ఎ-షెడ్యూలు 1వ ప్రతి ఆస్తి కొంత వరకు, **పడమర:** చిరావూరి దేవదానం గారి స్థలం, **ఉత్తరం:** చెరువు గట్టు.

2వ ప్రతి:- డిటో షెడ్యూలు లోని చ.గ.44-4-0లు స్థలమున్నూ అందలి ఏ.సి.సి. రేకుల షెడ్డు వగైరా ఆస్థికి **హద్దులు. తూర్పు:** పంచాయితీ బజారు, **దక్షిణం:** చిరావూరి ఇస్సాక్ గారి స్థలం, **పడమర:**ఎ-షెడ్యూలు దాఖలా 2వ ప్రతి ఆస్తి, **ఉత్తరం:** జాయింటు దారి.

కె.యల్. క్రాంతి చైతన్య, అడ్వకేట్.
డోర్ నెం:4-30-6,ఐతానగర్, తెనాలి, గుంటూరు జిల్లా,సెల్:8790999098

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్,
కొసమట్టం సిటీ సెంటర్, ఫ్లోర్ నెం. 4 అండ్ 5,
టి.వి. రోడ్డు, కొట్టయమ్, కేరళ-686001

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.,

ఇందుమూలముగా మీకు తెలియజేయడమేమనగా ఇక్కడ కొసమట్టం ఫైనాన్స్‌లో బంగారం మీద ఋణం, వడ్డీ కట్టక గడువు సమయం మించిపోయిన బంగారము క్రింద తెలుపబడిన జి.యల్.నెంబర్ల ప్రకారం బహిరంగంగా వేలం వేయుచున్నాము. ఈ వివరములు ముందే మేము మీకు రిజిష్టరు లెటర్స్ ద్వారా తెలిపియున్నాము. ఇదే వివరాలు ఏదైనా బ్రాంచిలో వేలము వేయుచున్నామో అదే బ్రాంచిలో జి.యల్.నెంబర్ల ప్రకారం నోటీసు బోర్డులో పెట్టడం జరిగింది.

బంగారం వేలం వేయు స్థలం : వేలం వేయు బంగారం వివరములు :

కృష్ణా సరిధి : కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్, మాచవరం బ్రాంచి, డోర్ నెం. 32-26-12/బి/2, కార్మికనగర్, పోస్టాఫీస్ ఎదురుగా, మాచవరం, విజయవాడ-520 004. **ఫోన్ : 0866-2435459, తేది: 28-05-2024 ఉదయం 9:30 గంటలకు**

అజిత్‌సింగ్‌నగర్: 9264 9269 9283 9310 9329 9350 9357 9369 9386 9419 9433 9435 9463 9470 9475 9476 9481 9482 9483 9491 9497 9498 9509 9515 9516 9517 9519 9522 9524 9537 9551 9564 9566 9570 9578 9589 9592 9595 9598 9610 9624 9625 9627 9634 9635 9637 9641 9647 9660 9674 9676 9682 9699 9719 9720 9721 9743 9744 9746 9755 9764 9767 9769 9770 9776 9777 9779 9788 9793 9803 9811 9815 9818 9825 9831 9851 9864 9867 9868 9871 9873. **గన్నవరం:** 1204 1209 1220 1223 1252 1256 1259 1260 1264 1265 1269 1270 1273 1276 1277 1280 1281 1286 1289 1291 1294 1296 1299 1300 1301 1302 1304 1307 1311 1312 1313 1315 1316 1339 1341 1345 1346 1347 1352 1354 1355 1356 1359 1361 1362 1365 1368 1373 1375 1377 1378 1381 1384 1395 1396 1408. **గుడివాడ:** 4549 4577 4595 4596 4609 4611 4614 4624 4625 4626 4640 4667 4673 4680 4682 4691 4699 4700 4704 4709 4711 4736 4739 4756 4757 4764 4765 4770 4771 4775 4778 4783 4787 4788 4791 4793 4798 4810 4815 4819 4821 4822 4823 4826 4828 4830 4831 4832 4833 4837 4838 4839 4840 4841 4842 4843 4845 4850 4852 4853. **హనుమాన్ జంక్షన్ :** 37 42 43 49 71 78 83 84 85 91. **మాచవరం:** 8590 8728 12098 12134 12141 12150 12166 12175 12179 12180 12182 12199 12200 12201 12202 12203 12204 12205 12207 12208 12214 12234 12242 12243 12244 12245 12279 12306 12308 12317 12318 12329 12331 12339 12340 12343 12348 12365 12376 12377 12383 12384 12399 12400 12411 12465 12500 12509 12512 12521 12529 12551 12573 12580 12583 12598 12601 12603 12612 12613 12637 12638 12646 12651 12657. **మచిలీపట్నం:** 9523 13766 14556 14557 14564 14576 14590 14611 14621 14622 14628 14631 14646 14659 14680 14684 14694 14700 14702 14721 14723 14739 14740 14741 14764 14768 14773 14774 14778 14782 14783 14787 14805 14806 14807 14808 14809 14810 14811 14812 14817 14818 14825 14832 14840 14850 14856 14859 14861 14862 14865 14866 14869 14871 14874 14877 14880 14881 14886 14890 14896 14902 14906 14911 14913 14914 14916 14917 14921 14922 14923 14925 14927 14929 14932 14934 14937 14938 14939 14949 14957 14958 14960 14961 14963 14964 14966 14967 14970 14971 14972 14973 14974 14975 14976 14985 14987 14988 14989 14993 14998 14999 15005 15006 15018 15019 15040 15041 15078 15079 15080 15090 15091 15092 15093 15108 15119 15121 15125 15126 15130 15145 15185 15187 15190 15192 15194 15197 15198 15199 15210 15215 15220 15224 15234 15235 15239 15245 15246 15254 15264 15274 15275 15276 15283 15293 15295 15299 15300 15305 15309 15316 15321 15325 15331 15357 15365 15366 15367 15383 15388 15389 15392 15404 15406 15417 15422 15433. **నూజివీడు:** 14260 14269 14283 14302 14307 14319 14320 14334 14335 14342 14343 14347 14351 14357 14364 14376 14399 14408 14416 14423 14440 14443 14455 14457 14458 14474 14478 14479 14481 14485 14487 14488 14490 14493 14494 14502 14506 14524 14526 14542 14543 14546 14550 14553 14555 14559 14570 14579 14587 14588 14593 14601 14611 14618 14651 14663 14672 14679 14680 14683 14684 14685 14691 14709 14710 14713 14720 14732 14735 14747 14749 14751 14756 14757 14761 14763 14764 14767 14772 14777 14790 14795 14802 14810 14811 14814 14816 14819 14822 14823 14829 14838 14851 14858 14872 14876 14886 14887 14888 14894 14906 14908 14913 14914 14917. **తిరువూరు:** 4052 4536 4558 4560 4570 4573 4579 4606 4634 4646 4654 4657 4675 4683 4688 4696 4702 4703 4707 4709 4710 4712 4721 4723 4725 4730 4731 4732 4733 4735 4738 4748 4749 4751 4762 4765 4780 4793 4794 4795 4802 4805 4813 4814 4826 4833 4844 4852 4861 4864 4868 4872 4875 4878 4880 4881 4894 4912 4916 4925 4926 4940 4947 4956. **ఉయ్యూరు:** 19727 23333 23334 23335 23338 23356 23360 23364 23373 23374 23402 23421 23439 23441 23474 23504 23541 23560 23640 23641 23644 23645 23651 23658 23669 23713 23741 23742 23752 23753 23763 23779 23781 23782 23783 23788 23790 23797 23804 23807 23811 23815 23817 23823 23827 23829 23830 23831 23832 23835 23839 23842 23861 23872 23880 23881 23882 23883 23888 23891 23906 23949 23958 23960 23970 23978 24003 24011 24017 24054 24060 24063 24079 24083 24086 24106 24110 24115 24129 24130 24132 24133 24134 24156 24201 24208 24211 24213 24219 24221 24244 24266 24267 24268 24280 24286 24288 24299 24300 24302 24303 24317 24321 24326 24327 24328 24329 24330 24348 24371 24372 24373 24375.

నోట్: 1) వేలంలో పాల్గొనదలచినారు రూ. 1,00,000/- కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్ పేరుపైన ఆర్‌టిజిఎస్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఉ. 11. గం. లోపు డబ్బు డిపాజిట్ చేయాలి. వేలం తరువాత ఎవరు డిపాజిట్ చేస్తారో వారికి డబ్బు వెనక్కి ఇవ్వబడును. (2) వేలానికి వచ్చినవారు గుర్తింపు కార్డు, లే రెసిడెన్స్ ప్రూఫ్ కచ్చితంగా తీసుకుని రావాలి. లిస్ట్‌లో వున్న మొత్తం బంగారం చెప్పినరోజు వేలం వెయ్యకపోతే మరుసటి రోజు ఆఫీసు పనిచేయు వేళల్లో బంగారు వేలం వేయడానికి, వేలం సమయాన్ని ఎటువంటి నోటీసు ఇవ్వకుండా మార్చడానికి మా కంపెనీకి పూర్తి అధికారం ఉంది. వేలంలో బంగారం తీసుకున్న వారు 5 శాతం ఆదేరోజు కట్టాలి. ఒక వారం రోజులలో మిగతా నగదు కట్టి బంగారం తీసుకుని వెళ్ళాలి. తేదీ, స్థలం మార్పుటకు కంపెని వారికి సర్వహక్కులు కలవు. పూర్తి వివరాల కోసం 27-05-2024వ తేదీ లోపు సంప్రదించగలరు. ఫోన్ : 0866-2435456

తేది: 01-05-2024 విజయవాడ. ఆథరైజ్డ్ ఆఫీసర్, కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.

సేవ చేయడం నేరమా, పుట్టిన గడ్డను అభివృద్ధి చేయాలంటే ఇంత వివక్షకు గురికావాల్సిందేనా?

గుడివాడ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి వెనిగండ్ల రాము

గుడివాడ ప్రజలకు అభివృద్ధి, యువతకు ఉపాధి కల్పించడమే ధ్యేయంగా ముందుకు : వెనిగండ్ల

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ రాజకీయం అంటే రాష్ట్ర వ్యాప్తంగానే పెద్ద చర్చ జరుగుతుందనేది వాస్తవం. ఈ సారి ఎన్నికల్లో గుడివాడలో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి మంత్రిగా పనిచేసిన కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని), వైకాపా తరపునా పోటీ చేస్తుండగా, గుడివాడకు చెందిన ఎన్ఆర్ఐ అమెరికాలో సుమారు ఐదు వేల మందికి ఉపాధి కల్పించిన టిడిపి, జనసేన, బిజెపిల ఎన్‌డిఐ అభ్యర్థి వెనిగండ్ల రాములు పోటీ చేస్తున్నారు. గుడివాడలో ఇప్పటి వరకు జరిగిన శాసనసభ ఎన్నికలకు ఈ ఎన్నికలకు ఎంతో వ్యత్యాసం కనబడుతుంది. ఇప్పటికే ఇరుపార్టీల అభ్యర్థులతో పాటు కాంగ్రెస్‌పార్టీ, బిఎస్‌పి, ఇతర పార్టీలు, ఇండిపెండెంట్లు అభ్యర్థులతో పాటు మొత్తం 12 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఈ సారి పోటీ ఎంతో రసవత్తరంగా జరిగేటట్లు కనిపిస్తున్నాయి. ప్రతీకంగా నామినేషన్ వేసిన సమయంలో మాజీ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు మాట్లాడిన తీరు, ఆయన వేరే కులం, తాను అల్లుళ్లు వేరే కులం అంటు వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో 30 ఏళ్ళ క్రితం గుడివాడ వదిలి వెళ్ళిన వాడు ఇప్పుడు వచ్చి ఏంచేస్తాడు, అంటూ కొన్ని విమర్శలు చేశారు.

విశాలాంధ్రతో వెనిగండ్ల రాము మాట్లాడుతూ..

గజకర్ణ గోకర్ణ టక్కుటమారాలతో ఇంకెంతకాలం గుడివాడ ప్రజలను మోసం చేస్తావు నాని... నీ మాయమాటలు నమ్మే రోజులు పోయాయని గుర్తుపెట్టుకో నాలుగు సార్లు ఎమ్మెల్యే అయిన నువ్వు మూడుసార్లు ప్రతిపక్షంలో ఉండి గుడివాడ గురించి ఏనాడైనా శాసనసభలో మాట్లాడావా? మంత్రి అయిన తర్వాత నీవు ఎక్కువగా మాట్లాడింది బూతులు, మహిళను కించపరచడం తప్ప నువ్వు గుడివాడ అభివృద్ధికి నువ్వు తీసుకొచ్చిన ప్రణాళిక ఏంటో గుడివాడ ప్రజలకు తెలియదు. నీకు తెలిసింది ఒక్కటే బూతులు మాట్లాడటం ప్రతి ఒక్కరిని వ్యంగంగా చమత్కరించటం నీకు వెన్నతో పెట్టిన విద్య, మొదటి రెండు సార్లు నువ్వు టిడిపి ఎమ్మెల్యే పోటీ చేసిన ఎన్టీఆర్ విగ్రహంతో ప్రజలను మోసం చేశావు. మూడోసారి రాజశేఖర్‌రెడ్డి విగ్రహం, నాలుగోసారి నిపై పోటికి దిగిన దేవినేని ఓడించేందుకు వంగవీటి మోహనరంగా విగ్రహంతో ప్రచారం నిర్వహించావు. నేడు నీవు ఏ నాయకుడు విగ్రహం పెట్టుకోవాలి తెలియక తికమకమమై తాను ఎస్సీ సమాజిక వర్గానికి చెందిన సుఖదను ప్రేమించి పెళ్లి చేసుకున్నాను. దీనిపై నీవు మాట్లాడే తీరు చూస్తే, నీకు ఎంత వివక్షో అర్థమవుతుందని అన్నారు. సేవ చేయాలనుకోవడం నేరమా? తాను జన్మనించిన ఊరును అభివృద్ధి పథంలో నడిపించాలని అనుకోవడం తప్పన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తెలుగు ప్రజలతో మాట్లాడుతూ తాను ఢిల్లీకి రాజైన పుట్టిన గడ్డకు మాత్రం బిడ్డనేనని చెప్పిన మాటను గుర్తు చేశారు. నేను రాజనీతి కోసం వచ్చానని, నీలా రాజకాంక్షతో మాత్రం లేదన్నారు. ఇతర దేశాలకి వెళ్ళిన వారు స్థిరపడిన తరువాత ఆలోచించేది ఒక్కటే మన ప్రాంతం, మన దేశం గురించి ఎక్కువగా ఆలోచిస్తారన్నారు. మాకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారన్నారు. నా భార్య, నా ఆలోచనలు ఎంతో ఉన్నతమైన భావాలతో ఉన్నాయని అందుకే తన సామాజిక వర్గానికి ఒక కూతురుని, నా భార్య సామాజిక వర్గానికి మరో కూతుర్ని ఇచ్చి పెళ్లి చేశారని అన్నారు. దీనిపై కూడా విపక్ష చూపిస్తూ మాట్లాడటం బాధాకరమన్నారు. తమ పిల్లల సెటిల్ చేసిన తర్వాత పుట్టిన నేలకు సేవ చేయాలని తలంపుతో వచ్చి నేను పుట్టిన గుడివాడ గడ్డపై సేవ చేసేందుకు వచ్చానని అన్నారు. నీవు ప్రతి ఎన్నికల్లో మాట్లాడేదే, నీపై పోటీ చేసే సామాజకవర్గాన్ని కించపరచడం విని, విని గుడివాడ ప్రజలు విసిగేతిపోయారని, ఎందుకంటే, నీ దగ్గర ఉన్న 1వ నెంబర్ నుండి, 7వ నెంబర్ వరకు ఉన్నది. ఎవరని ప్రశ్నించారు. నేను మళ్లీ చెప్తున్నా గజకర్ణ గోకర్ణ టక్కుటమారపులు కొంత వరకే పనిచేస్తాయని గుర్తుపెట్టుకోవాలన్నారు. ఇతర దేశాల్లో డబ్బు సంపాదించి, 40 శాతం కంటే ఎక్కువగా ఆదేశానికి పన్ను చెల్లించిన ఎన్ఆర్ఐలపై వివక్షత చూపడం మానుకోవాలని హితవు పలికారు.

ఇండియా కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం

విశాలాంధ్ర-విజయవాడ: విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో ఇండియా వేదిక బలపరిచిన సీపీఎం అభ్యర్థి చిగురుపాటి బాబురావు ,విజయవాడ పార్లమెంట్‌కు పోటీ చేస్తున్న వల్లూరి భార్గవ్ నేతృత్వంలో కంట్రిక బస్టాప్ సెంటర్ నుంచి సత్యనారాయణపురం వరకు మంగళవారం బైక్ ర్యాలీతో భారీ రోడ్ షో నిర్వహించారు. సీపీఎం, కాంగ్రెస్, సీపీఐ, ఆమ్ ఆద్మీ పార్టీల నేతలు ,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఆయా పార్టీల జెండాను చే భూని రోడ్ షోలో పాల్గొన్నారు. దారి పొడవునా పార్టీ నాయకులు, అభిమానులు ఎదురేగి నాయకులకు పూలమాలలు వేసి, పూలు చల్లి ఘనంగా స్వాగతం పలికారు.

'సబ్బినేని' సేవలు నేటి యువతకు స్ఫూర్తి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు సబ్బినేని ఉపాధ్యాయ వృత్తిలో రాజీ పడకుండా నాణ్యత పై దృష్టి సారించి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఘనత ఆయనకే దక్కుతుందని మండల విద్యాశాఖ అధికారి-1 ఎన్ శివశంకర్, ఎంఈఓ-2 కే శ్రీలక్ష్మి లు పేర్కొన్నారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా మంగళవారం పదవీ విరమణ చేసిన సాంబశివరావు-రూబీ రాణి దంపతులను ఉపాధ్యాయ బృందం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుల దంపతులను పూలదండలతో, పుష్పగుచ్ఛాలతో, శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి పామర్రు అవనిగడ్డ నియోజకవర్గాలలోని పలువురు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా : శౌరి

విశాలాంధ్ర-పెడన : రాష్ట్రానికి ప్రత్యేక హోదా రావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని పెడన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి శౌరి. నాగరాజు అన్నారు. ఈ మేరకు మంగళవారం పెడన పట్టణంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్య ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు ప్రత్యేక హోదాతోనే సాధ్యపడతాయని ఆయన తెలిపారు. ప్రజలు ఆలోచించి హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వామపక్షాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

ఎన్నికల బందోబస్తు పై సీపీ నిర్దేశం

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): రానున్న సార్వత్రిక ఎన్నికలలో బందోబస్త్ ఏర్పాటు పై పోలీస్ అధికారులతో సీపీ రామకృష్ణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తశుద్ధితో ఎన్నికల విధులు నిర్వహించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల విధులు చేయాలని అధికారులకు సూచించారు. ఎన్నికల నిబంధనలు తప్పని సరిగా పాటించాలని చెప్పారు. అధికారులకు పలు సూచనలు చేశారు. పోలింగ్ లోకేషన్స్, పోలింగ్ స్టేషన్స్‌లలో బందోబస్తు ఏర్పాటు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ.వివిఎస్‌టీ ఎంసీసీ బృందాలు, స్ట్రాంగ్ రూమ్స్ వద్ద సెక్యూరిటీ, ఇతర ప్రదేశాల నుంచి వారికి వసతి ఏర్పాట్ల పై చర్చించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచించారు. ఈ సమావేశంలో డీసీపీలు కే.శ్రీనివాసరావు, హరికృష్ణ, కే.చక్రవర్తి, ఏబీటీఎస్ ఉదయరాణి, కృష్ణమూర్తి, ఏడీసీపీలు, ఏసీపీలు, సీఐలు తదితర అధికారులు పాల్గొన్నారు.

నూతన గ్రేడ్ టొయోటా రూమియన్ బుకింగ్స్ ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు: అధికారికంగా టొయోటా రూమియన్ యొక్క కొత్త గ్రేడ్ జి-ఏటీ ధరతో పాటు ఈ-సీఎన్జీ బుకింగ్‌లను తిరిగి తెరిచినట్లు టొయోటా కిర్లోస్కర్ మోటర్ అధికారకంగా ప్రకటించింది. కొత్తగా విడుదల చేసిన జి-ఏటీ వేరియంట్ దాని సాటిలేని స్థలం, సౌకర్యం, అద్భుతమైన ఇంధన సామర్థ్యం, ఆకర్షణీయమైన, ప్రీమియం బాహ్య డిజైన్‌తో రూమియాన్ యొక్క మార్కెట్ ఆమోదాన్ని మరింత పెంచుతుందని భావిస్తున్నారు. టీకేఎం తాజా ఆఫరింగ్ ను అత్యంత ఆకర్షణీయమైన ఎక్స్-షోరూమ్ ధర రూ. 13 లక్షల డెలివరీలు కాగా, మే 5 నుండి ప్రారంభమవుతాయని భావిస్తున్నారు. వినియోగదారులు రూ. 11 వేలు బుకింగ్ రుసుముతో ఏదైనా అధీకృత డీలర్‌షిప్‌లలో లేదా ఆన్‌లైన్‌లో వాహనాన్ని బుక్ చేసుకోవచ్చు.

అలోవేరా, కొబ్బరి ఆధారిత నూనెతో జుట్టుకు పోషణ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): చిరిపిరి జుట్టును నియంత్రించడానికి, జుట్టుకు చక్కటి పోషణను అందించడానికి ఒక ప్రభావవంతమైన మార్గం ఒక సాధారణ హెయిర్ ఆయిల్ రొటీన్‌లో పాల్గొనడం. ఎంచుకోవడానికి అనేక హెయిర్ ఆయిల్ ఎంపికలు ఉన్నప్పటికీ, మీరు మీ జుట్టుకు సరైన పదార్థాలతో ఒకదాన్ని ఎంచుకోవాలి. కలబంద చాలా సంవత్సరా లుగా వేసవిలో ఇష్టపడే వాటిలో ఒకటి. అలోవేరాతో కూడిన కొబ్బరి ఆధారిత హెయిర్ ఆయిల్ విశిష్ట మిశ్రమం శిరోజాల్లోకి పది పొరల దాకా చొచ్చుకుపోతుంది. జుట్టు చిరిపిరి కాకుండా తోడ్పడతుంది. శిరోజ వృద్ధిని పెంచడం, జుట్టు పలచన అయ్యేందుకు దారి తీసే హెయిర్ ఫాల్ ను నిరోధించేందుకు, మొత్తం మీద వేసవి కాలంలో శిరోజ ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు అలోవేరా ఒక గొప్ప దినుసుగా పేరొందింది. అంతేగాకుండా అలోవేరా విటమిన్లు, మినరల్స్ కు బాగా పేరొందింది. అది మాడుకు, జుట్టుకు పోషణను అందిస్తుంది. శిరోజాలను పటిష్టం చేస్తుంది. అవి చిట్లిపోకుండా చూస్తుంది. మాడు గోకుడుపెట్టకుండా చేస్తుంది. చుండ్రును కూడా తగ్గిస్తుంది.

వైసీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధి శూన్యం : అబ్దుల్ మతీన్

విశాలాంధ్ర-మచిలీపట్నం : జరుగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పూర్తిగా మద్దతు ఇవ్వాలని సిపిఐ సిపిఎం పార్టీ లు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అబ్దుల్ మతిన్ ప్రజలను కోరారు. మంగళవారం నగరంలోని జలాల్ పేట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఏరియాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబద్దాలతో, అవినీతితో రాజ్యమేలుతున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలని, అలాంటి బిజెపి ప్రభుత్వానికి ఈ రాష్ట్రంలోని తెలుగుదేశం, జనసేన పార్టీలు మద్దతు ఇవ్వడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. వైఎస్ఆర్‌పి కి పూర్తి మెజారిటీ ఉన్నప్పటికీ రాష్ట్ర అభివృద్ధి కోసం మోడీ మెడలు వంచలేదని ఆయన దుయ్యబట్టారు. ఇప్పుడు జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అఖండ విజయాన్ని చేకూర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు మోదుమూడి రామారావు, సిపిఐ మహిళా నాయకురాలు మోదుమూడి అరుణకుమారి, సిపిఎం నాయకులు కొడాలి శర్మ, సిహెచ్ రాజేష్, ఈడే నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రజియా సుల్తానా, మహమ్మద్ ఆరిఫ్, గౌస్ మొహిద్దీన్, ఎండి యాసిన్, అమ్మాజీ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో దూసుకుపోతున్న ఇండియా కూటమి

విశాలాంధ్ర-పెనమలూరు : ఇండియా కూటమి కాంగ్రెస్ పార్టీఅభ్యర్థి ఎలిసెల సుబ్రమణ్యం ప్రచారంలో దూసుకుపోతున్నారు. మంగళవారం యనమలకుదురులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. లంబాడి పేట, వడ్డెర కాలనీ శివశంకర్ నగర్ బందరు కాలువ కట్టల ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎలిసెల సుబ్రమణ్యం మాట్లాడుతూ మీ కష్టాల్లో మీకు తోడుగా మీ కుటుంబ సభ్యుడిగా ఉంటానని కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలన్నారు. ఈ ప్రచారంలో సీపిఐ నుండి పెనమలూరు నియోజకవర్గం నాయకులు మున్నంగి నరసింహారావు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు, సీపీఐ పెనమలూరు మండలం నాయకులు వీరబత్తిన బాలస్వామి. సీపీఎం పెనమలూరు మండలం నాయకులు ఎస్‌కె మస్తాన్‌వలి, కాంగ్రెస్ పార్టీ నుండి క్రీస్తు రాజు, రవితేజ శేఖర్, నాని పెనమలూరు మండలం ఐద్వా మహిళా సంఘం కార్యదర్శి పుసులూరి పాతాళ లక్ష్మి. పెనమలూరు మండలం ఐద్వా మహిళా సంఘం నాయకురాలు కాట్రగడ్డ నాగమణి కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర హక్కులు సాధించే పార్టీలకే అధికారం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : భారత రాజ్యాంగం మౌలిక సూత్రాలైన ప్రజాస్వామ్యం, ప్రాథమిక హక్కులు, ఆదేశిక సూత్రాలు, ఫెడరల్ - లౌకిక స్ఫూర్తిల పరిరక్షణ కోసం బి.జె.పితో జతకడుతున్న పార్టీలను ఓడించాలి అని ఆల్ ఇండియా జైహింద్ పార్టీ విజయవాడ పార్లమెంట్ అభ్యర్థి ఎన్.దశరథ రామిరెడ్డి పిలుపు నిచ్చారు. మంగళవారం గాంధీనగర్లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉచిత పథకాల ముసుగులో ప్రజల శ్రమలను దోచుకుంటున్నారని కనీస వసతులకు మౌలిక సదుపాయాలకు ప్రజలు నోచుకోలేకపోతున్నారన్నారు. రాష్ట్రంలో విద్య వైద్యం ఖరీదైన వ్యాపారంగా పాలకులు మార్చేశారన్నారు. రాబోయే ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వానికి, కూటమి అభ్యర్థులకు ప్రజలే బుద్ధి చెబుతారు అన్నారు.ప్రత్యేక హోదా, విభజన హామీలను సాధించి అమరావతిని రాజధానిగా చేయటంతో పాటు విజయవాడ నగరాన్ని మరింత అభివృద్ధి చేయులనే లక్ష్యంగా తాను పోటీ చేస్తున్నాని మా సిలిండర్ గ్యాస్ సిలిండర్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

వడ్డేశ్వరం, ఇప్పటం గ్రామాలలో సీపీఐ, సీపీఎం శ్రేణులు విస్తృత ప్రచారం

విశాలాంధ్ర-తాడేపల్లి: ప్రజా సమస్యలు, స్థానిక సమస్యలు పరిష్కారం కావా లంటే ఎర్రజెండాకే ఓటు వేయాలని, సీపీఎం రాష్ట్ర నాయకురాలు వంకాయల పాటి శివనాగరాణి అన్నారు. మంగళ వారం ఎంటీఎంసీ పరిధిలోనీ వడ్డేశ్వరం, ఇప్పటం గ్రామాలలో ఇండియా బ్లాక్ కూటమి వామపక్ష అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ సీపీఐ, సీపీఎం శ్రేణులు విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇప్పటం గ్రామంలో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో వంకాయలపాటి శివనాగ రాణి మాట్లాడుతూ వైసీపీ, తెలుగుదేశం పార్టీలు రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకురాకుండా, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా మోడీ జపం చేస్తున్నారని ఆమె విమర్శించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ మోసకారి నరేంద్ర మోడీ, బీజేపీ ప్రభుత్వాన్ని వ్యతిరేకించకుండా తెలు గుదేశం, జనసేన, వైసీపీ పార్టీలు రాష్ట్ర భవిష్య త్తును మోడీకి తాకట్టు పెట్టేందుకు సిద్ధమ య్యారని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాలలో పేదలకు పని కల్పించేందుకు పెట్టిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బీజేపీ నిర్వీర్యం చేసి, పేదల పొట్ట కొట్టా రని ఆమె అన్నారు. సీపీఎం పలనాడు జిల్లా కార్య దర్శి వర్గసభ్యులు ఏపూరి గోపాలరావు మాట్లా డుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రైతాంగాన్ని, రైతులను మోసం చేసేందుకు మూడు నల్ల చట్టాలను తీసుకువచ్చిందని అన్నారు. సీపీఐ మంగళగిరి మండల కార్య దర్శి జాలాది జాన్ బాబు మాట్లాడుతూ దేశానికి ప్రమాదంగా మారిన బిజెపిని వెనక్కి నేట్టేందుకు ఇండియా బ్లాక్ కూటమి వామపక్ష అభ్యర్థులైన గుంటూరు పార్లమెంట్ సీపీఐ అభ్యర్థి జంగాల అజయ్ కుమార్‌కు కంకి, కొడవలి గుర్తుపైన, మంగళగిరి శాసనసభ సీపీఎం అభ్యర్థి జొన్న శివశంకరరావుకు సుత్తి, కొడవలి, నక్షత్రం, గురు్తపైన ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యు లు వి కృష్ణయ్య, మంగళగిరి నియోజకవర్గ శాసన సభ సీపీఎం అభ్యర్థి జొన్న శివశంకరరావు, సీపీఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతి రెడ్డి వెంకట రెడ్డి, సీపీఐ తాడేపల్లి మండల ఏరియా కార్యదర్శి ముసునూరు సుహాస్, తాడేపల్లి పట్టణ సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య, సీపీఎం గుం టూరు జిల్లా నాయకులు బి.ముత్యాలరావు, ఏ రాజ్ కుమార్, సీపీఎం తాడేపల్లి మండల నాయకులు పల్లె కృష్ణ, కంచర్ల సాంబశివరావు, పాల్గొన్నారు.

మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

▶ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల పిలుపు

విశాలాంధ్ర-గుంటూరు : జిల్లా వ్యాప్తంగా మేడే ఉత్స వాలను ఘనంగా నిర్వహిం చాలని ఏఐటీ యూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకిటి అరుణ్‌కుమార్, మేడా హను మంతరావులు కార్మికవర్గానికి పిలుపునిచ్చారు. గుంటూరు మల్లయ్యలింగంభవన్‌లో మంగళ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎనిమిది గంటల పని విధానం కోసం పోరాడి అసువులు బాసిన అమరులను స్మరిం చుకోవడమే మేడే పర్వ దినమన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మి కులపై అణచి వేత వైఖరి అనుసరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రధాన మంత్రి మోదీకి వత్తాసుపలకడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది సరికాదని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలను హెచ్చ రించారు. కార్మికులందరూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి చెప్పడానికి 138వ మేడేను విజయవంతం చేయాలని కోరారు. వామపక్ష ఇండియా కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించి మతతత్వ పార్టీలను ఓడించాలని, వారి కబంధహస్తాల నుంచి భారతదేశాన్ని రక్షించాలన్నారు.

అభ్యుదయ యుగకర్త శ్రీశ్రీ జయంతి

విశాలాంధ్ర-తెనాలి : అభ్యుదయ యుగకర్త శ్రీశ్రీ జయంతి కార్యక్రమం తెనాలి, గాంధీనగర్ ఇస్కఫ్ కార్యాల య ప్రాంగణంలో అభ్యుదయ కళా సమితి, తెనాలి ఆధ్వర్యంలో మంగళ వారం జరిగింది. సభకు అరసం తెనాలి ప్రాంత అధ్యక్షులు కనపర్తి బెన్‌హర్ అధ్యక్షత వహించారు. సహజకవి ఐనాల మల్లేశ్వరరావు శ్రీశ్రీ జీవిత విశేషాలను వివరించారు. శ్రీశ్రీ కవితలను వినిపించారు. బెన్‌హర్ మాట్లా డుతూ అభ్యుదయ సాహిత్యంకు నిరంతరం కృషి చేశారన్నారు. శ్రీశ్రీ కవిత్వం ఆధునికమే కాదు అభ్యుదయ కరమైందన్నారు.జాతీయ హరికథా భాగవ తారిణి, ఇస్కఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు బెజ్జంకి నాగమణి మాట్లాడుతూ శ్రీశ్రీ ఒక క్రాంతి దర్శిగా నేలపై కమ్యూనిజం బ్రతాకలే ప్రగాఢమైన కోరికగల అంతర్జాతీయ వాదిగా పేర్కొని గర్జించు రష్యా, గాండ్రించు రష్యా, వర్జున్య శంఖం పలికించు రష్యా దౌర్జన్య రాజ్యం ధ్వంసించు రష్యా అంటూ పతిత నిర్గతికి ప్రపంచ తాత అంటూ వివరించారు. కార్యక్రమంలో నాగమణి, బెన్‌హర్, విజయసారధులు శ్రీశ్రీ రచించిన విప్లవ గేయాలు గానం చేశారు.

సామాజిక న్యాయం ముఖ్యమంత్రి జగన్‌తోనే సాధ్యం

విశాలాంధ్ర-వినుకొండ : సామా జిక న్యాయం ముఖ్యమంత్రి జగన్ తోనే సాధ్యం జాతీయ ఓసి సం ఘం అధ్యక్షులు జి కరుణాకర్ రెడ్డి అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలకు సామాజిక న్యాయం అంది స్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని జాతీయ ఓసీ సంక్షేమ సంఘం అధ్య క్షులు జి కరుణాకర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ఓసీ సంఘం అధ్యక్షులు జి గోవింద్‌రెడ్డి పిలుపుమేరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా వినుకొండకు మంగళవారం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ లతో పాటు అర్హులైన అగ్రవర్ణాల పేదలకు కూడా సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత వైయస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. గడచిన 58 నెలల కాలంలో రెండు లక్షల 57 లక్షల కోట్లు సంక్షేమ పథకాలు రూపంలో నేరుగా లబ్ధిదారుల ఖాతాలో జమ చేసిన జమ చేసిన ముఖ్య మంత్రి దేశంలో ఎక్కడా లేరన్నారు. 14 ఏళ్లుసీఎంగా ఉన్న చంద్రబాబు ప్రజలకు చేసిందేమీ లేదని విమర్శిం చారు. ముఖ్యమంత్రిని ఎదుర్కోలేక అన్ని పార్టీలు కలుపు కొని ఎన్నికలు వస్తున్నారని కూటమినేతలకు ఓటు రూపంలో బుద్ధి చెప్పాలన్నారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడుని నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వాణిజ్య విభాగం జాయింట్ సెక్రెటరీ రాంప్రసాద్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ఆటోనగర్ హామీ ఏమైంది ?

విశాలాంధ్ర-నరసరావుపేట: సరిగ్గా రెండేళ్ల క్రితం 2022 ఏప్రిల్ 7న నిర్వహించిన వాలంటీర్ల సభలో నరసరావుపేటకు ఆటోనగర్ మం జూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. రెండేళ్లు గడిచి పోయి నా ఇంత వరకు ఒక్క అడుగు కూడా వేయకపోవడం ప్రభుత్వ చేతకానితనం కాదా అని ఎన్డీఏ కూటమి నరసరావు పేట ఎమ్మెల్యే అభ్యర్థి డా.చదలవాడ అరవింద బాబు ప్రశ్నించారు. ఈ మేరకు నరసరావుపేట పట్టణంలోని బత్తిని గార్డెన్స్‌లో మోటార్ ఫీల్డ్ కార్మికులతో డా.చదలవాడ అరవిందబాబు సమావేశం నిర్వహించారు. నియోజకవర్గంలో ఆటో మొబైల్ రంగం విస్తరణకు అండగా నిలుస్తానన్నారు. ఆటో డ్రైవర్లకు రూ.10 వేలు పేరుతో జగన్ రెడ్డి ఆటో డ్రైవర్ల జీవితాలను పిండేశాడన్నారు. రూ.10 వేలు ఇచ్చి పెట్రోల్, డీజిల్ ధరలు, ఇతర పన్నులు, జరిమానాలతో లక్ష లాక్కున్నాడని ఎద్దేవా చేశారు. మరోవైపు అద్వాన్నంగా ఉన్న రోడ్లతో డ్రైవర్లు ఒళ్లు హూనం చేసుకున్నారన్నారు. అధికారంలోకి వచ్చాక ప్రతి ఒక్క వర్గాన్ని ఆదుకుంటా నని, ఆటో నగర్ ఏర్పాటుతో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తా నని చదలవాడ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు నల్ల పాటి రాము, కపిలవాయి విజయ్ కుమార్, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అంతకు ముందు నియోజకవర్గంలోని ఉపాధ్యాయు లతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.

గన్నమనేని వెంకయ్యకు జీవీ ఘన నివాళి

విశాలాంధ్ర-వినుకొండ : పార్టీ సీనియర్ నాయకుడు, ఈపూరు మార్కెట్ యార్డు కమిటీ మాజీ ఛైర్మన్ గన్నమనేని వెంకయ్య సోమ వారం మృతి చెందారు. పార్థివ దేహానికి తెలుగుదేశం పార్టీ సీని యర్ నాయకులు, వినుకొండ కూట మి అభ్యర్థి జీవీ ఆంజనేయులు ఘన నివాళి అర్పించారు. వినుకొండ 32వ వార్డు తారకరామ్ నగర్‌లోని వెంకయ్య నివాసానికి వెళ్లి భౌతిక కాయం వద్ద అంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించి, పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. అనంతరం అంతిమ సంస్కారాల్లో జీవీ పాడె మోసి కన్నీటి వీడ్కోలు పలికారు. అంతకు ముందు వెంకయ్య భౌతికకాయానికి మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జీవీ ఆంజనే యులు సతీమణి లీలావతి, తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. వెంకయ్య అందరి వాడిగా మంచి గుర్తి ంపు పొందారని. అలాగే కొండాయపాలెం సర్పంచ్‌గా కూడా పనిచేశార న్నారు. ఆయనకు భార్య, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారన్నారు.

అగ్ని ప్రమాద బాదిత కుటుంబాలను ఆదుకోవాలి

విశాలాంధ్ర-వినుకొండ : అగ్నిప్రమాదంలో పూరిల్లు దగ్ధమై సర్వం కోల్పో యిన బాదిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వినకొండ అసెంబ్లీ నియోజకవర్గ కూటమి అభ్యర్థి సతీమణి శివశక్తి లీల అండ్ అంజన్ ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి డిమాండ్ చేశారు. వినుకొండ మండలం విఠంరాజుపల్లి గ్రామంలో అగ్ని ప్రమాదం సంభ వించి పూరిల్లు దగ్ధమై సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన పాలేటి శోభన్ బాబు, పాలేటి చిరంజీవి, పాలిటి మరియదాసు కుటుంబాలను ఆమె మంగళవారం పరామ ర్శించారు. బాదిత కుటుంబాలను ప్రభుత్వం తక్షణ సహాయం అందజేసి, పక్క నిర్మాణాలు చేపట్టి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అగ్ని ప్రమాదం బాదిత కుటుంబాలకు తాము అండగా ఉంటామని తెలి పారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

వైసీపీ విస్తృత ప్రచారం

విశాలాంధ్ర- తెనాలి : తెనాలి పట్టణంలో మంగళవారం వైసీపీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం విస్తృతంగా జరిగింది. తెనాలి కొత్తపేట 7వ వార్డులో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఆర్యవైశ్య సోదరుల ఇంటింటికి వెళ్ళి ఆప్యాయంగా పలకరించి రానున్న ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను గెలిపిం చాలని కోరారు. ఎమ్మేల్యే అన్నాబత్తుని శివకుమార్ మాట్లా డుతూ సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను గెలిపించాల్సిన ఆవస్యకత ఎంతైనా ఉందన్నారు.

భావి భారత భవిష్యత్ ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలు విద్యార్థులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : షాహిన్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ వారు వరంగల్‌లో పదవ తరగతి, ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థినీ, విద్యార్థులకు భవిష్యత్ కార్యాచరణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హోప్‌విన్ హాస్పిటల్స్ చైర్మన్, సీనియర్ గైనకాలజిస్ట్, యువ నారిస్ హెల్త్ కేర్ చైర్మన్ డాక్టర్ షమ సుల్తాన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ షమ సుల్తాన పదవ తరగతి ఇంటర్ పూర్తయిన విద్యార్థినీ, విద్యార్థులకు ఎటువంటి కోర్సులు ఎంచుకుంటే భవిష్యత్తులో ఎటువంటి ఉపాధి అవకాశాలు లభిస్తాయో తదితర విషయాలుపై అవగాహన కల్పించారు. అనంతరం డాక్టర్ షమ సుల్తాన మాట్లాడుతూ భావి భారత భవిష్యత్తు ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మలు నేటి విద్యార్థినీ, విద్యార్థు లేనని అన్నారు. ఈ నేపథ్యంలో పదవ తరగతి, ఇంటర్ పూర్తయిన విద్యార్థినీ, విద్యార్థులు వారు ఎంచుకునే కోర్సులు పైనే వారి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఏ కోర్సు చేస్తే ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయో తదితర విషయాల గురించి మే నెల 15వ తేదీ నుంచి హోప్‌విన్ హాస్పిటల్స్, యువ నారిస్ హెల్త్‌కేర్ యాజమాన్యం ప్రారంబించబడే యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ లో అప్లోడ్ చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినసీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్ర్రాలు పరిశీలన

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో సమస్యాత్మక గ్రామాలైన సుబ్బయ్య పాలెం, తురుమెళ్ళ, అలవాల, అచ్చయ్య పాలెం గ్రామాలలో మంగళవారం తహ సీల్దార్ ఉషారాణి, ఎస్ఐ కె.పి.రవీంద్రబాబు పర్యటించారు. ఆయా గ్రామా లలో గల పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చునని అన్నా రు. ఎన్నికల రోజున సమస్యాత్మక గ్రామాలలో 144వ సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలకు పాల్పడిన వారిపై, రిగ్గుంగులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విఆర్‌ఓలు, గ్రామకార్యదర్శులు, పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

రూ.1.85లక్షలు సీజ్

విశాలాంధ్ర-బెల్లంకొండ: ఎన్నికల కోడ్ సమయంలో ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకు వెళుతున్న రూ.1.85లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఫ్లైయింగ్ స్క్వాడ్ టీం లీడర్ బాల సుందర్ తెలిపారు. బెల్లంకొండ గ్రామానికి చెందిన ఊరా వీరమల్లు బ్యాగులో నగదును పెట్టుకొని బెల్లంకొండ క్రాస్‌లో అనుమానాస్పదంగా కనిపించడంతో ఫ్లైయింగ్ స్క్వాడ్, పోలీస్ అధికారులు తనిఖీలు చేయటంతో రూ.1,85,000ల అతని వద్ద గమనించామన్నారు. నగదుకు సంబంధించిన రసీదులు చూపించమనగా అతని వద్ద ఏమీ లేవని తెలపడంతో నగదు స్వాధీనం చేసుకుని వాటిని సీజ్ చేసినట్లు వారు పేర్కొన్నారు.

దస్తావేజులు పోయినవి

పచ్చవ భాస్కర రావు, S/o. చంద్రశేఖర రావు అను నేను నా 120 గజాలు స్థలానికి సంబంధించిన, ప్రత్తిపాడు సబ్-రిజిస్ట్రారు లోని **దస్తావేజు నెం. 1092/2006** నెంబర్ గల ఒరిజినల్ లింకు దస్తావేజులు (బొలిశెట్టి లక్ష్మి సుశీల గారి పేరు మీద ఉన్నవి) బ్యాగులో పెట్టుకొని మోటార్ సైకిల్‌పై యనమదల గ్రామము నుండి ప్రత్తిపాడు MRO ఆఫీసు వద్దకు వెళ్ళేదారిలో సదరు బ్యాగు ఎక్కడో పడిపోయినది, చుట్టు ప్రక్కల వెతికినా కనిపించ లేదు. కావున సదరు దస్తావేజులు దొరికిన వారు ఈ కింది అడ్రస్‌కి లేదా ఫోన్ నెంబర్‌కి తెలియజేయగలరు. **9440632585.**

నేటి నుంచి రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: అమరజీవి మల్లెల మాచమ్మ కార్మికోద్యమ నిర్మాణంలో కీలక పాత్ర పోషించి, కార్మికుల సమస్యల సాధనకు ఎనలేని కృషి చేశారని సీపీఐ ఏరియా ఇన్‌చార్జి కార్యదర్శి నాగబైరు రామసుబ్బా యమ్మ అన్నారు. మేడే సందర్భంగా మండలంలోని వేలూరు గ్రామంలో మల్లెల మాచమ్మ, ఎమ్మార్ ఫౌండేషన్ సహకారంతో రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు వేలూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేలూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతా తిరుపతయ్య, యూత్ నాయకులు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు బొంతా మధు, వంజా భగత్, వార్డు సభ్యులు బొంతా నాగరాజు, వేలూరు లెనిన్ యూనిట్ సీపీఐ శాఖ కార్యదర్శి బొంతా భగత్ సింగ్ తదితరులు ఉన్నారు.

CHANGE OF NAME

I, **SWAPNA GORIJALA** (Old Name), W/o. **Gorijala Naga Bhavani Sankar**, Resident of Door No. 26-45-16/58, Santhosh Nagar 2nd Line, Guntur, Guntur District - 522004, Andhra Pradesh. I have changed my name as **BANDLAMUDI SWAPNA** (New Name) W/o. **Gorijala Naga Bhavani Sankar**. Hereafter my name is known as **BANDLAMUDI SWAPNA** (New Name) W/o. **Gorijala Naga Bhavani Sankar.**

ఉద్యోగులు ప్రచారాల్లో పాల్గొంటే చర్యలు : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ప్రభుత్వ ఉద్యోగులు, అప్కాస్ ఉద్యో గులు ఎవరైనా రాజకీయ పార్టీల ప్రచారాల్లో పాల్గొన్నా, ప్రచారం చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి(ఆర్ఓ) కీర్తి చేకూరి స్పష్టం చేశారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏటుకూరులో టీడిపి సమన్వయకర్త ఏర్పాటు చేసిన రాజకీయ కార్యక్రమంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా బొకేలు ఇచ్చి, ఫోటోలు దిగిన నగరపాలక సంస్థ ఔట్సోర్సింగ్ ఉద్యోగి ఆళ్ళ అమరేశ్వరరావుని విధుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారు. ఎన్నికల నిబంధనలు ఉల్లం ఘన చేసే వారిని ఉపేక్షించబోమని, ప్రతి ఒక్కరూ పాటించాల్సిందేనని స్పష్టం చేశారు.

నా బీసీలు అంటూనే బీసీలపై దాడులు : క్రాంతికుమార్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాష్ట్రంలో ఒక నియంత పాలన జరుగుతుందని అనడానికి ఉదాహరణ పుంగనూరులో బీసీవై వ్యవస్థాపక అధ్యక్షులు రామ చంద్రయ్య యాదవ్ పై జరిగిన దాడేనని స్పష్టంగా కనిపిస్తోందని, ఈ పరిపాలనని అంతం చేయడానికే ఎన్డీఏ కూటమికి తమ సంఘం మద్దతు తెలుపుతుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర యువజన అధ్యక్షుడు కుమ్మర క్రాంతి కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక చుట్టగుంట బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో క్రాంతికుమార్ మాట్లాడారు. రామచంద్రయ్య యాదవ్ పై పుంగనూరు నియోజకవర్గంలో అనేకసార్లు దాడులు జరిగాయని, ఎన్నికల కమిషన్ ఈ అంశంపై లోతుగా విచారణ చేపట్టి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎవరు ఏ ఉద్యమం చేపట్టినా ముఖ్యమంత్రి అణగదొక్కడమే పనిగా పెట్టుకున్నారని ధ్వజమెత్తారు. జగన్మోహన్ రెడ్డి ఫ్యాక్షనిజంతో పల్నాడులో జాలయ్య, రామచంద్రయ్య యాదవ్ హత్య కి గురయ్యారు. నా బీసీలు అంటూనే బీసీల పై దాడులు జరుగుతుంటే జగన్మోహన్ రెడ్డి ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. బీసీ సంక్షేమ సంఘం అంతా రామచంద్రయ్య యాదవ్ కి అండగా నిలుస్తామని స్పష్టం చేశారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో అన్ని గ్రామాలలో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఇ కె.రాంబాబు మంగళవారం తెలిపారు. మండలంలో రొంపిచర్ల, బుచ్చిపాపన్న పాలెం, సుబ్బయ్య పాలెం, మర్రిచెట్టుపాలెం గ్రామాలలో గల విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో ఉన్న 33కెవి/ 11కెవి లైన్లలో అత్య వసర మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయుచున్నామని అన్నారు. మండలంలో అన్ని గ్రామాలలో ఉదయం 8గం.నుండి మధ్యాహ్నము 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగు తుందన్నారు. 3ఫేస్ విద్యుత్ బుధవారం తెల్ల వారుజామున 12 గం. నుండి ఉదయం 8గం. వరకు ఇవ్వబడుతుందన్నారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ గుంటూరు జిల్లా మరియు పట్టణం,S.V.N. కాలనీ, 4వలైను కాపురస్తులు చుండూరు వెంకటేశ్వరరావు గారి కుమారుడు నరసింహారావు గారి అనుమతి పొంది యావన్మందికి తెలియజేయు బహిరంగ ప్రకటన. ఈ దిగువ షెడ్యూల్ దాఖల ఆస్తిని ది:04-02-2016న గుంటూరు సిటీ, విద్యాసగర్, 1వ లైను కాపురస్తులు కె.శేషబాబు గారి భార్య లక్ష్మీ సాంమ్రాజ్యం గారి ద్వారా కొనుగోలు చేసి మాక్లయింట్ తన పేరిటకు విక్రయ బయానా రశీదు వ్రాయించుకోవడమైనది. తదుపరి ఎన్ని మార్లు కోరినను లక్ష్మీ సాంమ్రాజ్యం గారు మా క్లయింట్ పేరిటకు రిజిస్ట్రేషన్ చేయకుండా కాలయాపన చేయుచుండగా మహారాజశ్రీ 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్, గుంటూరు నందు లక్ష్మీ సాంమ్రాజ్యం గారిపై దావా వేయడమైనది. దావా నెం: 945/ 2023. ది:31-10-2023న కోర్టు వారు మా క్లయింట్ పేరిటకు డిక్రీ ఇచ్చియున్నారు. అయితే కోర్టువారు డిక్రీ ఇచ్చినప్పటికీ లక్ష్మీ సాంమ్రాజ్యం గారు మరియు వారి అనుబంధీకులు సదరు పై తెలిపిన వాస్తవములను మరుగుపరచి సదరు దిగువ షెడ్యూల్ దాఖల ఆస్తిని అమ్మజూపే ప్రయత్నం చేయుచున్నారని మరియు బ్యాంక్‌లో తాకట్టుకు లావాదేవీలు జరుపుచున్నారనియు మా క్లయింట్ దృష్టికి వచ్చినది. అలా జరుపు అక్రమ లావాదేవీలు చెల్లనేరవనియు, ఒకవేళ అక్రమ లావాదేవీలు జరిగినప్పటికీ మా క్లయింట్ వాటికి బద్దుడు కాజాలడని మరియు అలాంటి వారిపై మా క్లయింట్ తీసుకొను చట్టపరమైన, న్యాయపరమైన చర్యలకు వారు భాద్యులు కావలసి ఉంటుందని ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

ఎ-షెడ్యూలు:గుంటూరు డి॥, కొరిటెపాడు సబ్ డి॥, గుంటూరు మున్సిపల్ కార్పోరేషన్ ఏరియాలో చేరిన, విద్యానగర్, 1వ లైను, బాపతు గుంటూరు గ్రామ డి.నెం.21/బి2 రు, మింజువలె చ.గ. 1130లు స్థలము అందలి చెన్నకేశవ టవర్స్ అపార్టుమెంటునకు హద్దులు:తూర్పు: మున్సిపల్ రోడ్డు హద్దు,అ.103-3లు, దక్షిణం:మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డుహద్దు,అ.99-6లు, పడమర: గాయం కోటిరెడ్డి గారి ఆస్తి హద్దు, అ.98-6 లు, ఉత్తరం: పొన్నగంటి వీరయ్య గారి ఆస్తి హద్దు అ.102-6లు యీ హద్దుల మధ్య చ.గ. 1130లు లేక చ.మీ. 944.83 ర్లు ఖాళీ నివేశన స్థలమున్నూ.

బి-షెడ్యూలు:పై ఉదహరించిన చ.గ.1130లు లేక చ.మీ. 944-83ర్లు స్థలములో అనిర్దిష్టపు అవిభాజ్యపు చ.గ.35లు లేక చ.మీ.29-26ర్లు స్థలమున్నూ సదరు మొత్తం స్థలములో నిర్మించబడిన చెన్నకేశవ టవర్స్ అపార్టుమెంటు నందలి గ్రౌండ్ ఫ్లోర్లోగల నెం.105రు ఫ్లాటుకు హద్దులు:తూర్పు: ఓపెన్ ఏరియా ఇన్ గ్రౌండ్,దక్షిణం:ఓపెన్ టు స్కై మరియు కామన్ లిఫ్ట్, పడమర: కామన్ కారిడార్, ఉత్తరం: నెం.104 రు ఫ్లాటు, యీ హద్దుల మధ్య చ.అ.800లు(కామన్ ఏరియాతో సహా) విస్తీర్ణము గల చెన్నకేశవ టవర్స్ అపార్టుమెంట్ నందలి గ్రౌండ్ ఫ్లోర్లో గల నెం.105రు ఫ్లాటున్నూ.సదరు ఫ్లాటుకు సంబంధించిన యావ ద్విశిష్ట సామాన్లు మరియు మెట్లు, లిఫ్ట్, బోరింగ్, మోటార్, కామన్ ఏరియా, టెర్రస్, మున్సిపల్ అసిస్మెంట్ నెం. 33665రు, యస్.సి.నెం.118280 రు గల కరెంట్ కన్జూమర్ కనెక్షన్ హక్కు డిపాజిట్లు వగైరాలతో జాయింటు ఈజ్మెంట్ హక్కులతోన్నూ, స్టిల్ట్ ఫ్లోర్లో ఒక కారు పార్కింగ్ సౌకర్యములతో సహా.

CHAANUKYA'S "FIGHT FOR RIGHT"
SRINIVASA RAO.GCH., M.A.,M.A.,M.Sc.,L.L.M
B.V SESHU KUMAR; Sri Rama Krishna. T;
Smt. VENKATA RAMANA.N;
Bharath Chandra. G., Advocates
Block.No.5, Om Sri Sathya Sai Sadan;
Main Road; Pattabhipuram;
Guntur-522006.Cell:9849658005,9390511561

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్,
కొసమట్టం సిటీ సెంటర్, ఫ్లోర్ నెం. 4 అండ్ 5,
టి.వి. రోడ్డు, కొట్టయమ్, కేరళ-686001

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.,

ఇందుమూలముగా మీకు తెలియజేయడమేమనగా ఇక్కడ కొసమట్టం ఫైనాన్స్‌లో బంగారం మీద ఋణం, వడ్డీ కట్టక గడువు సమయం మించిపోయిన బంగారము క్రింద తెలుపబడిన జి.యల్.నెంబర్ల ప్రకారం బహిరంగంగా వేలం వేయుచున్నాము. ఈ వివరములు ముందే మేము మీకు రిజిష్టరు లెటర్స్ ద్వారా తెలిపియున్నాము. ఇదే వివరాలు ఏదైనా బ్రాంచిలో వేలము వేయుచున్నామో అదే బ్రాంచిలో జి.యల్.నెంబర్ల ప్రకారం నోటీసు బోర్డులో పెట్టడం జరిగింది.

బంగారం వేలం వేయు స్థలం : వేలం వేయు బంగారం వివరములు :

గుంటూరు పరిధి : కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 21-3-53, రాజాబిల్డింగ్, మొదటి అంతస్తు, ఎస్‌కెపి వీధి, గుంటూరు-522 003, గుంటూరు జిల్లా. ఎ.పి.
ఫోన్ : 0863-2356700. తేది : 28-05-2024 సమయం : మధ్యాహ్నం 2.00 గంటలకు.

చెరుకుపల్లి: 14241 14281 14502 15449 15454 15456 15470 15472 15490 15505 15517 15528 15533 15545 15547 15553 15556 15560 15567 15568 15576 15592 15606 15623 15635 15639 15652 15660 15666 15671 15672 15673 15679 15684 15687 15688 15690 15703 15706 15709 15714 15715 15716 15729 15731 15732 15741 15742 15744 15746 15749 15753 15762 15763 15765 15768 15772 15774 15777 15778 15779 15781 15782 15784 15787 15789 15794 15795 15798 15801 15804 15806 15807 15815 15820 15823 15831 15836 15841 15844 15848 15861 15862 15864 15871 15873 15877 15891 15898 15903 15911 15924 15936 15939 15942 15943 15944 15945 15949 15953 15959 15960 15961 15973 15977 15978 15981 15985 15988 15989 15993 16003 16004 16011 16015 16025 16026 16054 16056 16062. **చిలకలూరిపేట:** 10763 10915 10933 11269 11605 11608 11610 11614 11649 11655 11686 11705 11733 11741 11758 11760 11773 11779 11780 11792 11815 11821 11827 11828 11829 11845 11846 11864 11889 11892 11897 11898 11899 11902 11914 11915 11916 11917 11918 11919 11920 11921 11922 11923 11927 11934 11935 11938 11942 11947 11948 11949 11950 11951 11952 11956 11957 11959 11972 11982 11999 12007 12009 12012 12019 12020 12021 12025 12026 12027 12032 12050 12059 12066 12068 12072 12073 12075 12078 12080 12092 12102 12118 12134 12135 12139 12143 12145 12147 12152 12155 12164 12173 12181 12190 12195 12196 12206 12220 12224 12229 12231 12237 12241 12242 12244 12245 12246 12255 12256 12263 12265 12273 12275 12282 12285 12286 12288 12303 12314 12325 12329 12333 12340 12342 12343 12353 12354 12355 12358 12360 12361 12372 12382 12384 12385 12386 12388 12392 12395 12406 12415 12419 12421. **గుంటూరు:** 17436 17443 17447 17847 18260 18286 18288 18301 18312 18317 18329 18341 18454 18467 18486 18499 18500 18501 18502 18522 18523 18537 18539 18552 18560 18580 18581 18582 18590 18607 18608 18611 18631 18632 18633 18643 18644 18657 1866718671 18672 18673 18674 18675 18676 18677 18684 18685 18687 18694 18695 18696 18700 18713 18715 18727 18728 18733 18742 18748 18749 18767 18783 18817 18818 18823 18851 18881 18914 18915 18916 18921 18925 18964 18983 19035 19036 19043 19044 19048 19053 19058 19060 19103 19106 19136 19141 19142 19151 19152 19164 19169 19186 19192 19193 19194 19199 19200. **పిడుగురాళ్ళ:** 10666 10695 10706 10712 10716 10734 10737 10768 10769 10779 10781 10782 10784 10799 10800 10819 10827 10832 10833 10834 10836 10843 10851 10853 10870 10873 10879 10883 10889 10892 10899 10915 10918 10919 10922 10925 10934 10935 10937 10938 10940 10948 10965 10967 10968 10969 10970 10972 10975 10976 10988 10990 10994 11007 11010 11042 11046 11060 11068 11084 11091 11095 11104 11116 11120 11125 11138 11146 11151 11161 11162 11171 11173 11177 11188 11195 11205 11210 11230 11237 11242 11248 11257 11259 11260 11266 11281 11292 11293 11297 11300 11311 11315 11320 11338 11340 11352 11366 11372. **రేపల్లె:** 7084 7085 7919 9804 10078 10330 10331 10362 10369 10372 10381 10383 10386 10390 10423 10428 10437 10442 10443 10452 10466 10468 10472 10477 10514 10527 10529 10533 10544 10547 10548 10550 10552 10554 10565 10569 10572 10580 10581 10583 10586 10591 10604 10610 10613 10619 10620 10624 10625 10627 10631 10635 10636 10639 10646 10652 10658 10659 10664 10665 10666 10685 10686 10689 10693 10700 10701 10702 10708 10711 10712 10714 10716 10718 10728 10731 10757 10763 10769 10784 10810 10812 10817 10819 10820 10824 10853 10854 10860 10870 10879 10881 10892 10898 10899 10905 10907 10908 10912 10920 10932 10940 10944 10953 10954 10968 10972 10977 10979 10983 10991 10996 11001 11008 11011 11017 11018 11035 11038 11043 11044 11053 11070 11073 11082 11086 11087 11089 11091 11093. **సత్తెనపల్లి:** 6243 8545 8551 8556 8560 8603 8637 8644 8647 8673 8675 8679 8699 8701 8702 8707 8713 8718 8719 8722 8727 8729 8731 8733 8734 8737 8739 8741 8742 8743 8744 8747 8755 8761 8765 8772 8775 8779 8790 8794 8795 8800 8807 8815 8825 8840 8842 8854 8855 8863 8864 8872 8873 8881 8884 8886 8887 8889 8892 8896 8898 8915 8917 8919 8925 8926 8929 8940 8946 8949 8950 8958 8968 8969 8973 8980 8988 8994 8995 8996 9000 9001 9008. **తెనాలి:** 2896 2914 2960 2968 3002 3034 3068 9344 9628 10182 10194 10208 10227 10233 10244 10251 10252 10299 10302 10304 10305 10318 10327 10328 10329 10330 10331 10332 10333 10335 10337 10338 10340 10352 10361 10367 10368 10371 10373 10374 10376 10377 10379 10386 10387 10388 10389 10390 10391 10394 10408 10409 10410 10424 10442 10446 10448 10449 10454 10456 10461 10463 10465 10469 10471 10495 10527 10528 10546 10556 10568 10569 10570 10576 10582 10588 10589 10592 10594 10602 10610 10623 10628 10631 10632. **వినుకొండ :** 13726 13739 13740 13743 13751 13762 13775 13782 13786 13803 13808 13811 3813 13822 13837 13842 13843 13850 13852 13864 13873 13880 13890 13891 13900 13905 13911 13918 13920 13940 13941 13955 13959 13990 13992 14007 14008 14009 14011 14031 14049 14054 14055 14057 14060 14062 14067 14070 14080 14081 14084 14097 14102 14105 14109 14112 14113 14124 14128 14136 14139 14140 14142 14149 14161 14162 14163 14172 14179 14180 14184 14186 14193 14197 14198 14200 14202 14203 14204 14208 14213 14214 14218 14219 14220 14223 14224 14236 14238 14241 14242 14249 14250 14260 14286 14289 14291 14299 14306 14325 14326 14331 14334 14372 14376 14377 14385 14400 14407 14410 14411 14416 14417 14421 14426 14429 14430 14437 14438 14440 14445 14451 14453 14454 14464 14465 14467 14468 14470 14471 14480 14483 14485 14494 14496 14504 14511 14513 14516 14531 14535 14536 14547 14561 14564 14579 14582 14583 14585 14586 14588 14593 14594 14602 14606 14612 14613 14615 14620 14621 14634 14640 14642 14644 14646 14659 14664 14667 14674 14680 14681 14688 14706 14708 14709 14714 14723 14727 14733 14768 14771 14778 14781 14787 14790 14793 14794 14795 14796.

నోట్: 1) వేలంలో పాల్గొనదలచినారు రూ. 1,00,000/- కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్ పేరుపైన ఆర్‌టిజిఎస్ లేదా డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా ఉ. 11. గం. లోపు డబ్బు డిపాజిట్ చేయాలి. వేలం తరువాత ఎవరు డిపాజిట్ చేస్తారో వారికి డబ్బు వెనక్కి ఇవ్వబడును. (2) వేలానికి వచ్చినవారు గుర్తింపు కార్డు, లే రెసిడెన్స్ ప్రూఫ్ కచ్చితంగా తీసుకుని రావాలి. లిస్ట్‌లో వున్న మొత్తం బంగారం చెప్పినరోజు వేలం వెయ్యకపోతే మరుసటి రోజు ఆఫీసు పనిచేయు వేళల్లో బంగారు వేలం వేయడానికి, వేలం సమయాన్ని ఎటువంటి నోటీసు ఇవ్వకుండా మార్చడానికి మా కంపెనీకి పూర్తి అధికారం ఉంది. వేలంలో బంగారం తీసుకున్న వారు 5 శాతం అదేరోజు కట్టాలి. ఒక వారం రోజులలో మిగతా నగదు కట్టి బంగారం తీసుకుని వెళ్ళాలి. తేదీ, స్థలం మార్చుటకు కంపెని వారికి సర్వహక్కులు కలవు. పూర్తి వివరాల కోసం 27-05-2024వ తేదీ లోపు సంప్రదించగలరు. ఫోన్ : 0866-2435456

తేది: 01-05-2024 విజయవాడ. ఆథరైజ్డ్ ఆఫీసర్, కొసమట్టం ఫైనాన్స్ లిమిటెడ్.

గుంటూరు గురించి ప్రపంచం చెప్పుకునేలా అభివృద్ధి చేస్తా : పెమ్మసాని

విశాలాంధ్ర-పెదకాకాని: గుంటూరు జిల్లా గురించి ప్రపంచం చెప్పుకునేలా అభివృద్ధి చేస్తానని ఎన్డీఏ ఉమ్మడి ఎంపీ అభ్యర్థి పెమ్మసానికి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం నాడు మండల పరిధిలోని ఐజేయం ఏంటి రిపోర్ట్‌లో గల అపార్ట్మెంట్ వాసు లతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎంగిలి మెతుకులు తినే కొంత మంది అధికారులు కావాలని ఇండిపెండెంట్ అభ్య ర్థులకు కేటాయించినారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ పార్టీకి రాజ కీయ సమాధి కట్టి ఎంగే కూటమి అభ్యర్థులకు 150 అసెంబ్లీ, 23 పార్ల మెంటు స్థానాలను గెలిపించటానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్ర, జనసేన నాయకులు వద్రను మార్కండేయులు, టీడీపీ, జనసేన, బీజేపీ నాయ కులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

పెమ్మసానికి మద్దతుగా నామినేషన్ ఉపసంహరణ : గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి పెమ్మసానికి మద్దతుగా తాను పార్లమెంట్ నియోజ కవర్గ వేసిన నామినేషన్ ఉపసంహరించుకున్నట్లు పెదకాకాని అసెంబ్లీ నియోజకవర్గ సాధన సమితి కన్వీనర్ బోయపాటి వెంకటరమణ తెపారు. వ్యతిరేక ఓటు చీలకుండా ఉండటా నికి పెదకాకాని నియోజకవర్గ వ్యవస్థాపన కోసం తాను నామినేషన్ ఉపసంహరించుకుంటున్నట్లు తెలియజేశారు.

గుంటూరులో జనసేనకు ఝలక్

- వైసీపీకి మద్దతు ప్రకటించిన నగర అధ్యక్షుడు నేరెళ్ల సురేష్

విశాలాంధ్ర-గుంటూరు : జనసేన పార్టీ గుంటూరు నగర అధ్యక్షులు నేరెళ్ల సురేష్ వైసీపీకి మద్దతు ప్రకటించి జనసేనకు ఝలక్ ఇచ్చారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, వైఎస్సార్‌సీపీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజినిని మంగళవారం నేరెళ్ల సురేష్ కలిశారు. వచ్చే ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో మంత్రి విడదల రజినితో పాటు గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కిలారి రోశయ్య, గుంటూరు తూర్పు నియోజకవర్గ అభ్యర్థి నూరి ఫాతిమా గెలుపు కోసం పనిచేస్తానని సురేష్ స్పష్టం చేశారు. వందలాది మంది జనసేన కార్యకర్త లతో కలిసి వైఎస్సార్‌సీపీలో చేరనున్నట్లు ప్రకటించారు. అనంతరం ఆయన బీజేపీకి రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరారు. ప్రస్తుతం జనసేన పార్టీ నగర అధ్యక్షులుగా ఉన్నారు.

ఏ రంగంలోనైనా రాణించగల సత్తా మహిళలకు ఉంది : నారా బ్రాహ్మణి

విశాలాంధ్ర-దుగ్గిరాల: ఏ రంగంలో నైనా రాణించగల సత్తా మహిళలకు ఉందని నారా బ్రాహ్మణి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళ గిరి నియోజకవర్గంలోని దుగ్గి రాల మండలం దుగ్గిరాల గ్రామంలో గల జంపాల కళ్యాణ మండపంలో మంగళవారం శ్రీ శక్తి, డ్వాక్రా మహిళలతో సమావేశం అయ్యారు. నారా బ్రాహ్మణి మాట్లా డుతూ తెలుగుదేశం ఆవిర్భావంతోనే అన్న ఎన్టీఆర్ మహిళా సాధికారతకు బాటలు వేశారన్నారు. అన్న ఎన్టీఆర్ అధికారంలోకి రాగానే రాజకీయాల్లో మహిళలకు తొమ్మిది శాతం రిజర్వేషన్లు కల్పించాన్నారు. డ్వాక్రా సంఘాలను నెలకొల్పి వారి జీవితాల్లో వెలుగు నింపారని బ్రాహ్మణి తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసంనేని శ్రీ అనిత, ఆరుద్ర భూలక్ష్మి, ఝాన్సీ రాణి, కోనేరు దుర్గారాణి, గూడూరు శోభారాణి, పి.దివ్య తదితరులు పాల్గొన్నారు.

కూటమి మాయ మాటలకు మోసపోవద్దు

విశాలాంధ్ర-గురజాల: రానున్న ఎన్నికల నేపథ్యంలో ప్రచార కార్యక్రమాల్లో భాగంగా కూటమి నేతలు అరచేతిలో ఆకాశాన్ని చూపిస్తున్నారని, కూటమి నేతల మాయమాటలు నమ్మి మోసపోవద్దు అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి యెనుముల మురళీధర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నగర పంచాయతీ గురజాల పట్టణంలోని 1వ వార్డులో పర్యటించిన ఎనుముల మురళీధర్ రెడ్డి వార్డులోని గడపగడపకు తిరుగుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ బడేజానీ, ముస్లిం మైనారిటీ మండల అధ్యక్షుడు షేక్ నాగుల్ మీరా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దళితుల హక్కులను కాలరాస్తున్న జగన్‌కు చరమగీతం పాడండి

- మాల మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మల్లెల వెంకటరావు పిలుపు

విశాలాంధ్ర-మంగళగిరి : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారత రాజ్యాం గంలో దళితులకు, అణగారిన వారికి కల్పించిన హక్కులను కాల రాస్తున్న జగన్‌కు రానున్న ఎన్నికల్లో చరమగీతం పాడండి మాల మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మల్లెల వెంకటరావు పిలుపునిచ్చారు. మంగళగిరిలో మంగళవారం సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో మీడియా సమావేశంలో మల్లెల వెంకటరావు మాట్లాడుతూ ఇటీవల జగన్ విడుదల చేసిన మేనిఫెస్టోలో కనీసం ఒక్క పథకమైన ఎస్సీలకు ప్రకటించలేదని మేము ఈ మ్యానిఫెస్టోను టిష్యూ పేపర్‌గా పరిగణిస్తున్నామన్నారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 72 వేల కోట్ల రూపాయలను దారిమళ్లించి ద్రోహం చేసిన ముఖ్యమంత్రి జగన్‌కు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందన్నారు. టీడీపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని వెంకట్రావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రబుద్ధ రిపబ్లికన్ పార్టీ నుంచి మంగళగిరి నియోజకవర్గం పోటీ చేస్తున్న గుర్రం రామారావు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ 2.60 లక్షల కోట్ల రూపాయలు ఉంటే దళిత విద్యార్థులకు బడ్జెట్లో కేవలం వందల కోట్ల రూపాయలతో విద్యకు అందిస్తున్న పథకాలను కూడా జగన్ రద్దు చేయడం ఏమిటని ప్రశ్నించారు. మే నెల 9వ తేదీన మంగళగిరిలో జరిగే రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సింహ గర్జన సభను విజయవంతం చేయాలని సమావేశంలో విజ్ఞప్తి చేశారు. అనంతరం బ్రోచర్‌ను విడుదల చేశారు.

స్వర్ణనంది అవార్డు అందుకున్న రాధాకృష్ణ

విశాలాంధ్ర-శావల్యాపురం : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో వ్యాయామ ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్న రాధాకృష్ణకు స్వర్ణనంది అవార్డు వరించింది. విద్యార్థినిలను క్రీడల్లో ప్రోత్సాహిస్తూ ఎన్నో పోటీల్లో బాలికలు విజయం సాధించడంలో కృషి చేసినందుకు గాను సోమవారం రాత్రి హైదరాబాద్‌లోని ఆదర్శ కళా నిలయం వారి ఆధ్వర్యంలో కోటీ సెంటర్‌లోని దేవులపల్లి రామానుజం కళా వేధిక నందు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయుడు రాధాకృష్ణకు స్వర్ణనంది అవార్డును నిర్వాహకులు అందజేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణను గ్రామస్తులు, తోటి ఉపాధ్యా యుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

పూరి గుడిసె, వరిగడ్డి వామి అగ్నికి ఆహుతి

విశాలాంధ్ర-బెల్లంకొండ: మండలంలోని చంద్రాజు పాలెంలో భాగం సరిత పూరిల్లు పూర్తిగా దగ్ధం కాగా కట్టుబట్టలతో బయటపడ్డారు. బాధితులు తెలి పిన వివరాలు ప్రకారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు అర్ధ రాత్రి గుడిసెకు నిప్పంటిం చడంతో ఈ ప్రమాదం జరిగిందని నగదు, సామాగ్రి పూర్తిగా కాలిపోవడంతో సుమారు 50 వేల రూపాయలు ఆర్థిక నష్టం జరిగిందని తెలిపారు. పూరిగుడిసి పక్కనే ఉన్న తిరుమల మంగమ్మ వరి గడ్డి వామికి నిప్పు అంటుకోవడంతో పూర్తిగా దగ్ధమైందిసుమారు 20 వేల రూపా యలు నష్టం జరిగిందని బాధితురాలు తెలిపారు. సమాచారం తెలుసుకున్న భాష్యం ప్రవీణ్ టీడీపీ నాయకుల చేత ఆర్థిక సహాయం అందజేశారు.

నిరుపేదల పెన్నిధి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి

విశాలాంధ్ర - ఫిరంగిపురం : రాష్ట్రంలో నిరుపేదల పెన్నిధిగా వై.యస్. జగన్ మోహన్ రెడ్డి అండగా నిలిచారని తాడికొండ నియోజక వర్గ యం.యల్.ఏ అభ్యర్ధి శ్రీమతి మేకతోటి సుచరిత అన్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా మండలంలోని గుండాలపాడు, పొనుగుపాడు గ్రామాలలో ప్రచార కార్య క్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుచరిత మాట్లా డుతూ రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి అండగా నిలిచి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజలకు బాసటగా నిలిచిన మహా వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు. సమాజంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందిచారని గుర్తుచేశారు. ముస్లింల అభివృద్ధిపై ప్రత్యేకంగా ద్రుష్టి సారించి అండగా నిలిచిన ఘనత జగనన్నకే దక్కింది అన్నారు. రానున్న ఎన్నికలలో ప్రజా సంక్షేమాన్ని మరింత అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తున్న జగనన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిన భాద్యత అందరిపై ఉన్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మార్పుల శివరామి రెడ్డి, యం.పి.పి షహెల నర్గిస్, జడ్.పి.టి.సి దాసరి కత్తిరేణమ్మ, సయ్యద్ అబిబుల్లా, ఎంద్రెడ్డి హేమలతా రెడ్డి, బద్దురి శ్రీనివాస రెడ్డి, నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కన్నా సమక్షంలో టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-సత్తెనపల్లి: సత్తెనపల్లి పట్టణం 24వ వార్డ్ వైసీపీ నాయ కుడు, మంత్రి అంబటి ప్రధాన అనుచరుడు ప్రముఖ రైస్‌మిల్ వ్యాపారవేత్త, పల్నాడు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తాళ్లూరి మోహన్ బాబు వైసీపీ పార్టీని వీడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ మంత్రివర్యులు కన్నా లక్ష్మి నారాయణ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. మంగళవారం చెక్ పోస్ట్ వద్ద గల రైస్ మిల్లులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చేరారు. టీడీపీ పార్టీలోకి మోహన్ బాబును, తన అను చర బృందంను పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. అంబటి ప్రధాన అనుచరుడు టీడీపీలో చేరడంపై పట్టణంలో చర్చ కార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ రామస్వామి, అవ్వారు శ్రీనివాస రావు తదితరులున్నారు.

పేదల వాణిని వినిపింపజేసిన విప్లవ కవి శ్రీశ్రీ

- అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ధనిక స్వామ్య దురాశా పిశాచికి బలై అల్లాడు తున్న పేదల వాణిని వినిపింపజేసిన విప్లవ కవి శ్రీశ్రీ అని అభ్యుదయ రచయి తల సంఘం జాతీయ అధ్యక్షులు పెను గొండ లక్ష్మీనారాయణ కొనియాడారు. మంగళవారం స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో శ్రీశ్రీ జయంతి సభ జరిగింది. ఈ సందర్భంగా శ్రీశ్రీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆధునిక ఆంధ్ర సాహిత్యంలో అభ్యుదయ యుగానికి నాంధి ప్రస్తావన చేసిన మహాకవి శ్రీశ్రీ అని అన్నారు. ప్రముఖ కవి రావి రంగారావు మాట్లాడుతూ మహాప్రస్థానం, మరో ప్రపంచం, చరమరాత్రి, ఖడ్గసృష్టి, అనంతం లాంటి రచనలు శ్రీశ్రీ ప్రతిభకు, పాండిత్యా నికి ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. శ్రీశ్రీ మహా ప్రస్థాన గీతాలను విశాలాంధ్ర మాజీ జనరల్ మేనేజర్ గూడవల్లి నాగేశ్వరరావు, నారాయణ, మల్లేశ్వరరావు, పింగళి భాగ్యలక్ష్మి, డాక్టర్ పీవీరామ్‌కుమార్‌లు ఆలపించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో అన్ని గ్రామాలలో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మండల విద్యుత్ శాఖ ఎఇ కె.రాంబాబు మంగళ వారం తెలిపారు. మండలంలో రొంపిచర్ల, బుచ్చిపాపన్న పాలెం, సుబ్బయ్య పాలెం, మర్రిచెట్టుపాలెం గ్రామాలలో గల విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో ఉన్న 33కెవి/11కెవి లైన్లలో అత్యవసర మరమ్మత్తుల నిమిత్తం విద్యుత్ సరఫరా నిలిపివేయుచున్నామని అన్నారు. మండలంలో అన్ని గ్రామా లలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నాము 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయ డం జరుగుతుందని అన్నారు. 3ఫేస్ విద్యుత్ బుధవారం తెల్లవారు జామున 12 గంటల నుండి ఉదయం 8గంటల వరకు ఇవ్వబడుతుందన్నారు.

అన్ని వర్గాలకు సంక్షేమం చంద్రన్నతోనే సాధ్యం : జూలకంటి

విశాలాంధ్ర-రెంటచింతల: అన్ని వర్గాలకు సంక్షేమంతో పాటు,రాష్ట్రాభివృద్ధి కోసం చంద్ర బాబును ముఖ్యమంత్రిగా గెలుపించుకుంటేనే సాధ్యమని మాచర్ల నియోజకవర్గం టీడీపీ అభ్య ర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని మంచికల్లు గ్రామంలో ఎన్నికల ప్రచారం చేసిన ఆయ నకు గ్రామ ప్రజల నుంచి ఘన స్వాగతం లభించింది. గ్రామ వైసీపీ నాయ కుడు గోగుల చిన పుల్లారెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. ప్రచా రంలో పార్టీ మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

ఆటో బైక్ ఢీకొని బాలుని మృతి

విశాలాంధ్ర-శావల్యాపురం: అతివేగంతో వస్తున్న ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొని అక్కడికక్కడే బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలోని కారుమంచి గ్రామశివారు నాలుగు రోడ్ల కూడలి వద్ద మంగళవారం చోటు చేసుకుంది. ముండ్రువారిపాలెం ఎస్సీ కాలనీకి చెందిన రోజువారి కూలీ లు ప్రకాశం జిల్లా సంతమా గులూరు మండలం అడవిపాలెం గ్రామానికి మిరపకాయల కూలి పని నిమిత్తం వెళ్లి వస్తుండగా, ముగ్గురు యువకులు పల్సర్ ద్విచక్ర వాహనంపై చికెన్ తెచ్చుకునేందుకు కారు మంచి గ్రామానికి వస్తుండగా, వేగంతో వస్తున్న ఇరువాహనాలు నాలుగు రోడ్ల కూడలి వద్దకు రాగానే అదుపు తప్పి ఢీకొనగా ఆటో బోల్తా పడి ముండ్రువారి పాలెం గ్రామానికి చెందిన ధూపాటి ఎలీషా (14)అక్కడే మృతి చెందాడు. ఆటో నడుపుతున్న అమృతపూడి మరియ బాబు, గుడి పాటి అంజమ్మ తదితరులకు తీవ్ర గాయాలు కాగా, ద్విచక్ర వాహన దారుడికి కాలు విరిగిపోయింది. సీఐ ఉప్పుటూరి సుధాకర్ రావు, ఎస్ఐ చల్లా సురేష్ స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మే 13న ఓటు వేద్దాం

విశాలాంధ్ర-తిరువూరు: రిటర్నింగ్ అధికారి, 69 - తిరువూరు ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గము వారి ఉత్తర్వులు ననుసరించి 69 - తిరువూరు ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఓటర్ల అవగాహనా కార్యక్రమంలో భాగంగా స్వీప్ యాక్టివీటీస్‌లో కార్యక్రమం ది. 30-04-2024 వ తేది (మంగళవారం) సాయంత్రం 4.00 గంటలకు రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయ ఆవర ణలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్టీవో కే మాధవి మాట్లా డుతూ ఓటు వేయటం మన హక్కు ఆ హక్కును వినియోగించుకోండి ఎటువంటి ప్రలోభా లకు లొంగకుండా మంచి నాయకుడిని ఎంచుకొని మీ జీవితాలలో వెలుగు నింపుకోవాలని కోరారు మే 13న జరగబోయే ఎలక్షన్ ఓటింగ్ రోజున అందరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోండి అని ప్రజలందరికీ కోరారు. ఓటర్ల అవగాహన సదస్సుకి నాలుగు మండలాల అంగన్వాడి కార్య కర్తలు, అంగన్వాడి సహాయకులు, నాలుగు మండలాల ఏఎన్ఎంలు, నాలుగు మండలాల వైఎస్ఆర్ క్రాంతి పథం సిబ్బంది, తిరువూరు నగర మెప్మా సిబ్బంది, తిరువూరు మండలము లోని అర్బన్, రూరల్ సచివాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ అందరి లక్ష్యం

విశాలాంధ్ర- తెనాలి : రాష్ట్రంలో వైకాపా రాక్షస పాలన చేస్తుందని, దానిని సాగనంపేందుకు అందరూ కృషి చేసి వైసీపీ విముక్త ఆంధ్రప్రదేశ్ అందరి లక్ష్యంగా పని చేయాలని మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. తెనాలి పట్టణంలో మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంగళవారం ఆయన మాట్లాడారు. ప్రారంభానికి ముందు మార్కెట్ యార్డు నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. వేలాది సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు, నాయకులతో జనసంద్రంగా మారింది.

రాజధాని నిర్మాణంలో జగన్ శూన్యం : వసంత

విశాలాంధ్ర-నందిగామ: మాజీ హోంశాఖ మాత్యులు వసంత నాగేశ్వరరావు, రాజధాని నిర్మాణానికి అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల మద్దతు 34వేల ఎకరాలు సేకరించి, చంద్రబాబు నాయుడు హయాంలో జరిగిన నిర్మాణాలు అభివృద్ధి తప్ప ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి శూన్యమని మాజీ హోంశాఖ మంత్రి వసంత నాగేశ్వరావు పేర్కొన్నారు. బుధవారం నందిగామ మండలం ఐతవరం గ్రామంలో జరిగిన విలేకరుల సమావేశంలో అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు వై నూకానమ్మ తో వసంత నాగేశ్వరావు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కట్టిన భవనాల్లో పరిపాలన సాగిస్తూ మరోవైపు వేరే ప్రాంతాల్లో రాజధాని ఏర్పాటు చేస్తామని చెప్పడం దుర్మార్గపు చర్యగా వసంత పేర్కొన్నారు, అన్ని రంగాలను నిర్వీర్యం చేసి, ప్రజలను దగా చేస్తున్న వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. మూడు రాజధాను లను వ్యతిరేకించిన వ్యక్తి వసంత కృష్ణ ప్రసాదని అందుకే ఆయన వైసీపీ పార్టీ నుండి బయటికి వచ్చి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని, బీసీల అభ్యున్నతికై ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించాలని నూకానమ్మ కోరారు, నీతికి అవినీతికి మధ్య జరుగుతున్న ఈ ఎన్నికల్లో తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి అభ్యర్థులను గెలిపించాలని నూకానమ్మ కోరారు.

వైసీపీలోకి ముదిరాజ్ కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర-మాచర్ల: ముదిరాజుల సంక్షేమానికి సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉందని నరసరావుపేటపార్లమెంట్ వైసీపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్, మాచర్ల అసె ంబ్లీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి అన్నారు. టీడీపీ నాయకులు గాజుల చెన్నయ్య పార్టీని వీడి మరో 50 ముదిరాజ్ కుటుంబాలతో అనిల్ కుమార్ యాదవ్, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సమక్షంలో మంగళవారం వైసీపీలో చేరారు.

20వ శతాబ్దపు మహాకవి శ్రీశ్రీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సామ్యవాదమే నా గమ్యం, అది నా కవిత్వంలోనూ జీవితంలోనూ అని ప్రకటించిన స్వాప్నికుడు 20వ శతాబ్దపు మహాకవి శ్రీశ్రీ అని కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్ అన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో శ్రీశ్రీ 114వ జయంతి వేడుకలు మంచి పుస్తకం కో-ఆర్డినేటర్ కాపు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా సాహితీవేత్తలు, కవులు శ్రీశ్రీకి ఘన నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ పాపినేని శివశంకర్ మాట్లాడుతూ కష్టజీవికి ఇరువైపులా ఉండేవాడే కవి అంటూ కవికి ఉండాల్సిన లక్షణాన్ని గొప్పగా నిర్వహించిన మహాకవి శ్రీశ్రీ అని తెలిపారు. వివాదాలెన్నున్నా ఆయన్ను మహాకవిగా కాదన లేకపోవటమే ఆయనలోని గొప్పతనమని అన్నారు. ఆయనతో తనకున్న సాన్ని హిత్యం ఎప్పటికీ మర్చిపోలేనిదని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ, ప్రముఖ కవి రావి రంగా రావు, అభ్యుదయ రచయితల సంఘం కార్యదర్శి శరత్, ఆవాజ్ నాయకుడు ఎంఏ చిష్టి, విశ్లేషకులు ఎ.అమరాచారి పాల్గొన్నారు.

కౌన్సిలర్ ఫోన్ చేస్తే ఎత్తరు అంత నిర్లక్ష్యమా?

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి మున్సిపాలిటిలో అధికారులు పనులు చేయరు, ఫోన్ చేస్తే కనీసం లిఫ్టు కూడా చేయడం లేదని మాజీ వైస్ ఛైర్మన్ గుంటూరు కోటేశ్వంరావు వాపోయారు. తను ఫోన్ చేస్తే స్పందించలేదంటూ కరెంటు ఎఈ ఆంజనేయరాజుపై ఫిర్యాదు చేశారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధికా స్పందించి సంబంధిత అధికారిని ఎవరడిగినా స్పందించాలని ఫోన్, సిమ్ ప్రభుత్వానిదని గుర్తు చేశారు. కమీషనర్ బండి శేషన్న స్పందిస్తూ ప్రతి అధికారి ఫోన్‌కు స్పందించి సమాధానం చెప్పే విధంగా ఉత్తర్వులను ఇవ్వవలసిందిగా మేనేజర్ అప్పలరాజును ఆదేశించారు. మంగళవారం తెనాలి మున్సిపల్ కార్యాలయంలో నామమాత్రపు సమావేశం జరిగింది. నీరు లేకుండా చలివేంద్రాలు అట్టహాసంగా ప్రారంభించారని పలు వార్డులలో నీరు రావడంలేదంటూ సభ్యులు ఆరోపించారు.సాధారణ అత్యవసర సమావేశ అజెండాలోని 3+1 విషయాలను ఆమోదించినట్లు ప్రకటించారు. సమావేశంలో వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.